## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:05 | సంచిక:18 | ఆదివారం అక్టోబర్ 04, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## ఎవరి ఓట్లు ఉంచాలనేదానిపై భాజపా కార్యాలయం నుంచి లిస్ట్: ప్రకాశ్‌రాజ్



హైదరాబాద్:
ఓటర్ల జాబితాలో ఎవరి ఓట్లు ఉంచాలనేదానిపై భాజపా కార్యాలయం నుంచి లిస్ట్ వెళ్తోందని సినీనటుడు ప్రకాశ్‌రాజ్ ఆరోపించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 'సర్'పై విమర్శలు చేశారు. "బతికుండగానే ఓట్లు తొలగించారని కొందరు చెబుతున్నారు. ఎవరి ఓట్లు ఉంచాలన్నది భాజపా కార్యాలయం నుంచి లిస్ట్ వెళ్తోంది. ఆ పార్టీ అనుకూల ఓట్లు మాత్రమే ఉంటున్నాయి. అక్రమ చొరబాటుదారులుంటే ఇన్నేళ్లుగా ఏం చేశారు? కేంద్రహోంశాఖ ఏం చర్యలు తీసుకుంది?" అని ప్రకాశ్‌రాజ్ ప్రశ్నించారు.

## ముంబయిలో సీజేపీ ఆందోళనపై కేసులు


2 లో

- 400--500 మందిపై ఎఫ్ఐఆర్
- అనుమతి లేకుండానే నిరసన
- చట్టవిరుద్ధ సమావేశం.. ఇతర ఉల్లంఘనలపై కేసులు
- సీఈసీ రాజీనామాకు డిమాండ్
- ఓటర్ల జాబితా సవరణపై నిరసన
- షబానా అజ్మీ, నసీరుద్దీన్ షా హాజరు

ముంబయి:
కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా డిమాండ్ చేస్తూ ముంబయిలో సీజేపీ శుక్రవారం చేపట్టిన ఆందోళనపై పోలీసులు చర్యలు చేపట్టారు.

## ఆ ఎన్నికలన్నీ చట్టవిరుద్ధమే: ఖర్గే



కలబురిగి:
ప్రస్తుత లోక్‌సభ , వివిధ రాష్ట్రాల అసెంబ్లీలను రద్దు చేయాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే డిమాండ్ చేశారు. ఆయా ఎన్నికలన్నీ చట్టవిరుద్ధంగా జరిగాయని, వాటిని రద్దు చేసి.. బ్యాలెట్ పేపర్ విధానంలో మరోసారి పోలింగ్ నిర్వహించాలని అన్నారు. కర్ణాటకలోని కలబురిగిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..

2 లో

# టిమ్స్ పనుల్లో వేగం పెంచండి

- ఉస్మానియా, వరంగల్ ఆస్పత్రులపై ప్రత్యేక దృష్టి
- ఎల్బీనగర్, అల్వాల్ టిమ్స్ పనులు వేగవంతం
- గడువులోగా నిర్మాణాలు పూర్తి చేయాలి
- 24 గంటలూ పనులు కొనసాగించాలని ఆదేశం
- వైద్యులు, సిబ్బంది నియామకాలు ముందుగానే
- వైద్య పరికరాల కొనుగోళ్లు వేగవంతం
- ఆస్పత్రులు పూర్తయ్యే నాటికి సేవలు సిద్ధం



రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రుల పనులను వేగవంతం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఉస్మానియా, వరంగల్ సూపర్ స్పెషాలిటీ, ఎల్బీనగర్, అల్వాల్ టిమ్స్ ఆసుపత్రుల నిర్మాణ పురోగతిని సమీక్షించిన సీఎం.. ఆసుపత్రులు పూర్తయ్యే సమయానికి డాక్టర్లు, నర్సులు, ఇతర సిబ్బంది అందుబాటులో ఉండేలా నియామక ప్రక్రియను ముందుగానే ప్రారంభించాలని సూచించారు. అత్యాధునిక వైద్య పరికరాల కొనుగోళ్లను కూడా వేగవంతం చేయాలని చెప్పారు.
తెలంగాణలో విద్య, వైద్య రంగాల అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా దృష్టి సారించారు. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న కీలక ప్రభుత్వ ఆసుపత్రుల పనులను వేగవంతం చేయడంతో పాటు.. ఆసుపత్రులు అందుబాటులోకి వచ్చే సమయానికి అక్కడ సిబ్బంది కొరత లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో సీఎంవో అధికారులతో నిర్వహించిన సమీక్షలో విద్య, వైద్యం, సీజనల్ వ్యాధులు, ఫ్యూచర్ సిటీ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై సీఎం రేవంత్ రెడ్డి పలు సూచనలు చేశారు.
ఉస్మానియా ఆస్పత్రి, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, ఎల్బీనగర్ టిమ్స్ , అల్వాల్ టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణ పనుల పురోగతిని సీఎం రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులు వేగంగా సాగాలని గతంలోనూ సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. నిధులు అందుబాటులో ఉన్నప్పటికీ పనుల్లో జాప్యం జరుగుతుండటంపై అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన.. పనులు 24 గంటలూ కొనసాగించాలని, క్షేత్రస్థాయిలో ప్రతిరోజూ పర్యవేక్షణ ఉండాలని సూచించారు.

కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్య ప్రాజెక్టుగా చేపట్టింది. ఆధునిక వైద్య సేవలకు అనుగుణంగా బిల్డింగ్, ల్యాబొరేటరీలు, ఇతర మౌలిక వసతులను రూపొందించడంతో పాటు అత్యాధునిక వైద్య పరికరాలను ముందుగానే సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి గత సమీక్షల్లో ఆదేశించారు. ఆసుపత్రుల నిర్మాణం పూర్తయ్యే సమయానికి వైద్య సేవలు వెంటనే ప్రారంభమయ్యేలా ఇప్పటి నుంచే ప్రణాళిక సిద్ధం చేయాలని రేవంత్ రెడ్డి సూచించారు.

మిగతాద్ది 2 లో

# పర్యాటక రంగంలో భారీ పెట్టుబడులు

- గ్లోబల్ సమ్మిట్‌కు 80 ప్రాజెక్టులు సిద్ధం
- గతేడాది రూ.30 వేల కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలు
- ఆరు పారిశ్రామిక పార్కుల్లో రోడ్‌షోలు
- చారిత్రక కోటల అభివృద్ధికి పీపీపీ విధానం
- టైగర్ టూరిజం వెంటనే ప్రారంభించాలి
- మూడు జిల్లాల్లో కారవాన్ పార్కులు


2 లో

హైదరాబాద్:
హిల్ట్ పాలసీపై అవగాహన కల్పించేందుకు ఆరు పారిశ్రామిక పార్కుల్లో రోడ్‌షోలు ఏర్పాటు చేయాలని అధికారులను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. మంత్రుల నేతృత్వంలో రోడ్‌షోలు ఉండాలని సీఎస్‌కు భట్టి సూచించారు. హిల్ట్ పాలసీలో అభ్యంతరాలు లేని ఇండస్ట్రియల్ పార్కుల్లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి క్లియర్ చేయాలని ఆదేశించారు. ఆదాయ వనరుల సమీకరణపై కేబినెట్ సబ్ కమిటీ సభ్యులు భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు.రాష్ట్రంలో అందుబాటులో ఉన్న వనరులను సమర్థంగా వినియోగించుకుంటూ.. ప్రభుత్వ ఆదాయాన్ని పెంచేందుకు సమగ్ర కార్యాచరణ చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. పర్యాటక రంగంలో భారీ పెట్టుబడులను ఆకర్షించేలా ప్రాజెక్టులను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. గతేడాది గ్లోబల్ సమ్మిట్‌లో పర్యాటక రంగంలో సుమారు రూ. 30 వేల కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. డిసెంబరులో జరగనున్న గ్లోబల్ సమ్మిట్‌లో దేశ, విదేశీ పెట్టుబడిదారులకు తెలంగాణ పర్యాటక రంగంలోని అవకాశాలను సమగ్రంగా ప్రదర్శించేందుకు సుమారు 80 ప్రాజెక్టులను సిద్ధం చేయాలని సీఎస్‌కు సూచించారు.

2 లో

## తెలంగాణలో అమిత్ షా పర్యటన రద్దు



హైదరాబాద్:
కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆదివారం (అక్టోబర్ 4న) తెలంగాణలో పర్యటించాల్సి ఉండగా దాన్ని రద్దు చేసుకున్నారు. ముందుగా ప్రకటించాల్సిన షెడ్యూల్ ప్రకారం కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ కార్యక్రమంలో అమిత్ షా ముఖ్య అతిథిగా హాజరుకావాల్సి ఉంది ఆ తర్వాత హైదరాబాద్‌కు వస్తారని బీజేపీ వర్గాలు భావించాయి.

## వచ్చే ఎన్నికల్లో పోటీపై మంత్రి ఉత్తమ్ కీలక ప్రకటన



హైదరాబాద్:
వచ్చే ఎన్నికల్లో పోటీపై మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. డీలిమిటేషన్ జరిగితే తుంగతుర్తిలో పోటీ చేస్తారనే ప్రచారాన్ని ఖండించిన మంత్రి ఉత్తమ్.. హుజూర్‌నగర్ నుంచే వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానని తేల్చి చెప్పారు. సోషల్ మీడియా ప్రచారాన్ని నమ్మొద్దన్నారు.తుంగతుర్తిలోని తాను పుట్టిన సొంత గ్రామం తాటి పాములలో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు ఉత్తమ్ పేర్కొన్నారు. కాళేశ్వరం మూడు బ్యారేజిలలో మొత్తం డిజైన్ సమస్య అయితే ప్రభుత్వమే ఖర్చు భరిస్తుందన్నారు. నిర్మాణ సంస్థలు పరిధిలో ఏదైనా సమస్యలు ఉంటే వాళ్లే నిదులు ఖర్చు చేస్తారని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

# 'బొల్లారం' కేసు..
## దోపిడీలు చేసేందుకే ఆయుధాల చోరీ

- » బొల్లారం ఆయుధాల చోరీ కేసులో 7 మంది అరెస్ట్
- » ఆయుధాలతో దోపిడీలే లక్ష్యం
- » బ్యాంకులు, జ్యువెలరీ షాపులే టార్గెట్
- » ధనవంతులను బెదిరించి దోచుకునే కుట్ర
- » ఉగ్ర లింకులు లేవు: సీపీ సుమతి
- » ముగ్గురు నిందితులు ఆర్మీ ఉద్యోగులు
- » పిస్టల్‌కు 3 లక్షలు.. లాంగ్ వెపన్‌కు 5 లక్షలు
- » పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఇద్దరితో ఆయుధాల డీల్


2లో..

హైదరాబాద్:
బొల్లారం ఆర్మీ ఆయుధాల చోరీ కేసులో పురోగతి లభించింది. ప్రధాన నిందితుడు మల్లేశ్ ఇచ్చిన వివరాలతో ఆయుధాల చోరీ కేసులో మొత్తం ఏడుగురిని పోలీసులు అరెస్టు చేశారు. శేషు, వినోద్, ప్రవీణ్, నిరంజన్, మల్లికార్జున్, బీర్బల్ షా, అవి దెయ్‌ను అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను మల్కాజిగిరి సీపీ సుమతి వెల్లడించారు. ఏ2 శేషు, ఏ3 వినోద్, ఏ4 ప్రవీణ్ ఆర్మీలో పని చేస్తున్నట్లు గుర్తించామన్నారు. "ఆర్మీ ఆయుధాల కేసులో ఉగ్ర లింకులు లేవని తేలింది. ఆయుధాలతో బెదిరించి చోరీలు చేసే ఉద్దేశంతోనే కుట్ర జరిగింది. ఇక్కడి నుంచి తీసుకెళ్లిన ఆయుధాలను.. బ్యాంకులు, జ్యువెలరీ షాపుల్లో చోరీలకు వాడాలనుకున్నారు.

### ఈనెల 10 నుంచి బతుకమ్మ వేడుకలు
# 18న ట్యాంక్‌బండ్‌పై సద్దుల బతుకమ్మ

- వేలాది మంది మహిళలతో భారీ ఉత్సవం
- అమరవీరుల స్మారకం నుంచి బతుకమ్మ ర్యాలీ
- జానపద కళారూపాలతో కళాకారుల సందడి
- బతుకమ్మ ఘాట్, నెక్లెస్ రోడ్‌లో ప్రత్యేక ఏర్పాట్లు
- ట్రాఫిక్ మళ్లింపులు.. భారీ బారికేడింగ్
- లైటింగ్, నిమజ్జన ఏర్పాట్లు పూర్తి


2లో..

తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఈనెల 10 నుంచి ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. సద్దుల బతుకమ్మ రోజైన ఈనెల 18న ట్యాంక్‌బండ్‌పై వేలాది మంది మహిళలతో భారీ ఉత్సవాన్ని నిర్వహించనున్నారు. సచివాలయం ఎదురుగా ఉన్న అమరవీరుల స్మారక కేంద్రం నుంచి బతుకమ్మలతో భారీ ర్యాలీ ట్యాంక్‌బండ్‌కు చేరుకోనుంది. కళాకారులు కూడా తమ జానపద కళారూపాలతో పాల్గొంటారు. బతుకమ్మ ఘాట్, నెక్లెస్ రోడ్‌లో నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు, ట్రాఫిక్ మళ్లింపులు, బారికేడింగ్, లైటింగ్ ఏర్పాటు చేయనున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం భారీగా ఏర్పాట్లు చేస్తోంది.

## జయహో టీమ్ ఇండియా!



2 లో

జపాన్‌లో జరుగుతున్న 2026 ఆసియా క్రీడల్లో పురుషుల క్రికెట్ ఫైనల్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై అద్భుత విజయం సాధించిన టీమ్ ఇండియాకు ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ స్వర్ణ పతకం దేశానికి అపారమైన గౌరవాన్ని, కీర్తిని తీసుకువచ్చి, అంతర్జాతీయ క్రీడా వేదికపై భారత క్రీడా విజయాల చరిత్రలో మరో చిరస్మరణీయ అధ్యాయంగా మిగులుతుందని పేర్కొంటూ టీమ్ ఇండియా జట్టు కెప్టెన్ శ్రీ శ్రేయస్ అయ్యర్‌కు అభినందనలు తెలిపారు.

## హైదరాబాద్‌లో విదేశీయులపై పోలీసుల నజర్

- వీసా గడువు దాటిన 49 మంది గుర్తింపు
- 12 మందిని స్వదేశాలకు పంపిన పోలీసులు
- హోల్డింగ్ సెంటర్లకు తరలింపు
- స్పెషల్ బ్రాంచ్, ఎఫ్ఆర్ఆర్ఓ సంయుక్త తనిఖీలు
- నకిలీ కరెన్సీ, డ్రగ్స్, మోసాలపై ఆరా
- విదేశీయులకు వసతి ఇస్తే పత్రాల పరిశీలన తప్పనిసరి


2 లో

హైదరాబాద్:
నగరంలో అక్రమంగా ఉంటున్న విదేశీయులపై పోలీసుల నిఘా ముమ్మరమైంది. వీసా గడువు ముగిసినా నగరంలో కొనసాగుతున్న వారిని గుర్తించేందుకు స్పెషల్ బ్రాంచ్, ఎఫ్ఆర్ఆర్ఓ, స్థానిక పోలీసులు, ఐటీ సెల్ సంయుక్తంగా ప్రత్యేక తనిఖీలు చేపట్టారు.

# టిమ్స్ పనుల్లో వేగం పెంచండి

మొదటిపేజీ తరువాయి
అవసరమైన వైద్యులు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది, ఇతర ఉద్యోగుల సంఖ్యను గుర్తించి నియామక ప్రక్రియను ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా కొత్త ఆసుపత్రులకు అవసరమైన అత్యాధునిక వైద్య పరికరాల కొనుగోలు ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. భవనాలు పూర్తయిన తర్వాత పరికరాల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి రాకుండా ముందుగానే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉస్మానియా, వరంగల్ టిమ్స్, అల్వాల్ టిమ్స్ , ఎల్బీనగర్ టిమ్స్, సనత్‌నగర్ టిమ్స్, నిమ్స్ వంటి ఆసుపత్రుల ద్వారా పెద్ద ఎత్తున పడకల సామర్థ్యాన్ని పెంచే ప్రణాళికతో ముందుకెళ్తోంది. సుమారు రూ.10 వేల కోట్ల పెట్టుబడితో 10 వేల పడకల సామర్థ్యాన్ని పెంచే ఆసుపత్రుల నిర్మాణం చేపడుతున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి గతంలో వెల్లడించారు.

జిల్లా కలెక్టర్లు కేవలం కేవలం ఆఫీసులకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు, సాంఘిక సంక్షేమ హాస్టళ్లు, ప్రభుత్వ ఆసుపత్రులను అధికారులు తప్పనిసరిగా సందర్శించి అక్కడి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించాలని ఆదేశించారు. ప్రతి జిల్లాలో విద్య, వైద్య రంగాల పరిస్థితిపై వారానికి ఒకసారి సమీక్ష నిర్వహించాలని సూచించారు. పాఠశాలల్లో అవసరమైన చోట మరమ్మతు పనులను వెంటనే చేపట్టాలని చెప్పారు. ప్రస్తుత సీజన్‌లో వచ్చే సీజనల్ వ్యాధులపై వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తు చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు.

విద్య, వైద్య రంగాల సమీక్షతో పాటు డిసెంబరులో భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026 ఏర్పాట్లపైనా సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో చర్చించారు. సమ్మిట్‌కు వచ్చే అతిథులు, పెట్టుబడులు, ఇతర ఏర్పాట్ల విషయంలో పకడ్బందీ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. సమ్మిట్‌కు సంబంధించిన ఏర్పాట్లను త్వరలో తానే క్షేత్రస్థాయిలో పరిశీలిస్తానని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులు, పారిశ్రామిక అవకాశాలు, అంతర్జాతీయ స్థాయి భాగస్వామ్యాలను దృష్టిలో పెట్టుకుని అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు.

# అనంతగిరి ఘాట్ రోడ్డులో ట్రావెల్స్ బస్సు బోల్తా.. నలుగురు మహిళలు మృతి, సీఎం దిగ్భ్రాంతి

మొదటిపేజీ తరువాయి
అనంతగిరి ఘాట్ రోడ్డులో ప్రైవేటు ట్రావెల్స్ బస్సు అదుపుతప్పి బోల్తా పడిన ఘటనలో నలుగురు మహిళలు మృతి చెందారు. అంత్యక్రియల్లో పాల్గొనేందుకు సుమారు 50-54 మంది ప్రయాణికులు బస్సులో బయలుదేరారు. అనంతగిరి కొండపై నుంచి కిందికి వస్తున్న సమయంలో ఘాట్ రోడ్డులో డ్రైవర్ కంట్రోల్ తప్పడంతో బస్సు రహదారి పక్కకు దూసుకెళ్లి బోల్తా పడింది. ప్రమాదంలో ముగ్గురు మహిళలు అక్కడికక్కడే మృతి చెందగా.. చికిత్స పొందుతూ మరో మహిళ ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి, బీఆర్ఎస్ నేత కేటీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

వికారాబాద్ జిల్లా ఘోర రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. అనంతగిరి ఘాట్ రోడ్డులో శనివారం ఉదయం ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో నలుగురు మహిళలు మృతి చెందగా.. పలువురు ప్రయాణికులు గాయపడ్డారు. బస్సులో సుమారు 50 నుంచి 54 మంది ప్రయాణికులు ఉన్నట్లు పోలీసులు, స్థానిక అధికారులు వెల్లడించారు. ప్రమాదానికి గురైన బస్సు సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు సమీపంలోని కేసారం గ్రామం నుంచి వికారాబాద్ జిల్లా ధరూర్ మండలం చింతకుంటకు వెళ్తోంది. ఓ బంధువు అంత్యక్రియల్లో పాల్గొనేందుకు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు బస్సులో బయలుదేరారు. ఈ క్రమంలో అనంతగిరి కొండపై నుంచి కిందికి దిగుతున్న సమయంలో ఘాట్ రోడ్డులో బస్సు అదుపు తప్పింది.




డ్రైవర్ కంట్రోల్ తప్పడంతో బస్సు రహదారి పక్కకు దూసుకెళ్లి బోల్తా పడినట్లు ప్రాథమిక సమాచారం. ప్రమాదానికి అసలు కారణం ఏంటి అనేది ఇంకా అధికారికంగా నిర్ధారించాల్సి ఉంది. రోడ్డు పరిస్థితి, డ్రైవర్ కంట్రోల్ తప్పడానికి దారితీసిన పరిస్థితులు వంటి అంశాలపై పోలీసులు విచారణ చేపట్టారు. బస్సు బోల్తా పడటంతో ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులు, రెస్క్యూ సిబ్బంది కూడా ఘటనాస్థలానికి చేరుకుని బస్సులో చిక్కుకున్న వారిని బయటకు తీసుకొచ్చారు.
తొలుత ముగ్గురు మహిళలు ప్రమాదంలోనే మృతి చెందారు. గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందించగా.. మరో మహిళ మృతి చెందడంతో మృతుల సంఖ్య నాలుగుకు చేరింది. క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రమాదం సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, రెస్క్యూ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ప్రమాద స్థలాన్ని పరిశీలించి సహాయక చర్యలను పర్యవేక్షించారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు.

ప్రమాదంతో అనంతగిరి ఘాట్ రోడ్డులో కొద్దిసేపు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. క్రేన్ సహాయంతో బస్సును పక్కకు తరలించే చర్యలు చేపట్టినట్లు సమాచారం. అనంతగిరి ఘాట్ రోడ్డులో జరిగిన బస్సు ప్రమాదంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారికి అవసరమైన మెరుగైన వైద్య చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు.
బస్సు ప్రమాద ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. స్థానిక బీఆర్ఎస్ నాయకులు అధికారులతో సమన్వయం చేసుకుంటూ బాధితులకు అవసరమైన సహాయం అందించాలని సూచించారు. అనంతగిరి ఘాట్ రోడ్డులో ప్రమాదానికి డ్రైవర్ నియంత్రణ కోల్పోవడం ప్రాథమిక కారణంగా అధికారులు పరిశీలిస్తున్నారు. అయితే ప్రమాదానికి కచ్చితమైన కారణం ఇంకా నిర్ధారణ కాలేదు.

## మానవత్వం చాటుకున్న కామినేని సైదయ్య, బాలబోయిన హనుమంతరావు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం, అక్టోబర్ 3 ;**





అది వెల్దుర్తి మండలంలోని మండాది, పట్లవీడు, యర్రబాలెం, ముటుకూరు వెళ్ళే రహదారి. నెల క్రితం మిషన్ భగీరథ కార్యక్రమంలో భాగంగా వాటర్ పైపులు కోసం తారు రోడ్డు మీద తవ్వి పైపులు వేయటం జరిగింది. సరిగ్గా పూడ్చకపోవటంతో పైపులు కోసం తవ్విన చోటు పెద్ద గాడి ఏర్పడింది. దీంతో ఈ రూట్లో తిరిగే ఆర్టీసీ బస్సు వారు, స్కూల్ బస్సుల వారు, ద్విచక్ర వాహనదారులు, ఆటో వారు, ట్రాక్టర్ వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వారి బాధలు చూడలేని యర్రబాలెం గ్రామానికి చెందిన కామినేని చిన్న సైదయ్య, జనసముద్రంన్యూస్ మాచర్ల నియోజకవర్గం ఇన్చార్జి, జర్నలిస్ట్ బాలబోయిన హనుమంతరావు ఇద్దరూ కలిసి మానవత్వంతో కష్టపడి రోడ్డు మీద గాడిని శనివారం పూడ్చి వేశారు. దీంతో ఆ రూట్లో తిరిగే ఆర్టీసీ బస్ డ్రైవర్ బండారు రాంబాబు, పలువురు ద్విచక్ర వాహనదారులు మంచి పని చేశారయ్యా అంటూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## తెలంగాణలో మద్యం వినియోగం..

**హైదరాబాద్‌లో 30.4 శాతమే, గ్రామీణ ప్రాంతాల్లోనే అధికం**

తెలంగాణలో మద్యం వినియోగంపై నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే-6 కీలక విషయాలను వెల్లడించింది. రాష్ట్రంలో 15 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయసున్న పురుషుల్లో 43.9 శాతం మంది మద్యం సేవిస్తున్నట్లు సర్వే తెలిపింది. అయితే రాష్ట్ర రాజధాని హైదరాబాద్ 33 జిల్లాల్లో 31వ స్థానంలో నిలిచింది. ఇక్కడ పురుషుల మద్యం వినియోగం 30.4 శాతంగా నమోదైంది. జనగాంలో అత్యధికంగా 61.6 శాతం ఉండగా.. గ్రామీణ ప్రాంతాల్లో వినియోగం పట్టణాల కంటే ఎక్కువగా ఉంది. మద్యం వినియోగాన్ని శాతం ఆధారంగా మాత్రమే చీఫీస్-6 లెక్కించింది.
తెలంగాణలో మద్యం వినియోగం అధికంగా ఉన్నప్పటికీ రాజధాని హైదరాబాద్ మాత్రం రాష్ట్రంలోని జిల్లాలతో పోలిస్తే దిగువ స్థానంలో నిలిచింది. నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే-6 ప్రకారం 15 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయసున్న పురుషుల్లో మద్యం సేవించే వారి శాతం హైదరాబాద్‌లో 30.4గా నమోదైంది. దీంతో 33 జిల్లాల జాబితాలో హైదరాబాద్ 31వ స్థానంలో ఉంది. హైదరాబాద్ కంటే దిగువన ఆదిలాబాద్ 27.4 శాతం, కుమురం భీమ్ ఆసిఫాబాద్ 30.1 శాతంతో ఉన్నాయి. ఈ వివరాలు చీఫీస్-6 జిల్లా ఫ్యాక్ట్‌షీట్లలో నమోదైన గణాంకాల ఆధారంగా ఉన్నాయి.
రాష్ట్రంలో మద్యం దుకాణాలు, బార్లు పెద్ద సంఖ్యలో ఉన్నప్పటికీ హైదరాబాద్‌లో నమోదైన వినియోగ శాతం రాష్ట్ర సగటు కంటే తక్కువగా ఉండటం ఆసక్తికరంగా మారింది. తెలంగాణలో 15 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయసున్న పురుషుల్లో మద్యం వినియోగం 43.9 శాతంగా ఉంది. అంటే హైదరాబాద్ కంటే రాష్ట్ర సగటు 13.5 శాతం పాయింట్లు ఎక్కువ. మరోవైపు దేశవ్యాప్తంగా ఇదే వయసు పురుషుల్లో మద్యం వినియోగం 18.9 శాతంగా నమోదైంది. ఈ లెక్కన హైదరాబాద్ గణాంకం జాతీయ సగటు కంటే 11.5 శాతం పాయింట్లు ఎక్కువగా ఉన్నప్పటికీ.. తెలంగాణలో మాత్రం దిగువ స్థాయిలో ఉంది. జిల్లాల వారీగా చూస్తే జనగాంలో పురుషుల మద్యం వినియోగం అత్యధికంగా 61.6 శాతంగా నమోదైంది. ఆ తర్వాత జయశంకర్ భూపాలపల్లి 56.6 శాతం, వరంగల్ రూరల్ 56.5 శాతంతో ఉన్నాయి. యాదాద్రి భువనగిరి 54.1 శాతం, సిద్దిపేట 52.5 శాతంతో తర్వాతి స్థానాల్లో నిలిచాయి. దీనికి విరుద్ధంగా హైదరాబాద్, మెద్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి వంటి పట్టణ ప్రాంతాలు తక్కువ శాతాన్ని నమోదు చేశాయి. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ-పట్టణ వ్యత్యాసం కూడా స్పష్టంగా కనిపించింది. గ్రామీణ ప్రాంతాల్లో 46.6 శాతం మంది పురుషులు మద్యం సేవిస్తున్నట్లు వెల్లడించగా, పట్టణ ప్రాంతాల్లో ఈ శాతం 36.3గా ఉంది.

# జయహో టీమ్ ఇండియా!

మొదటిపేజీ తరువాయి
అభిషేక్ శర్మ అద్భుతంగా సాధించిన 61 పరుగుల ఇన్నింగ్స్‌కు, తెలంగాణ స్టార్ క్రికెటర్ తిలక్ వర్మ అజేయంగా చేసిన 51 పరుగులకు, అలాగే కీలకమైన ప్రారంభ వికెట్లు తీసిన అక్షర్ పటేల్‌ల క్రీడాస్ఫూర్తిని ముఖ్యమంత్రి గారు ప్రశంసించారు.
ఆసియా క్రీడల్లో వివిధ క్రీడాల్లో పట్టుదల, అంకితభావం, క్రీడాస్ఫూర్తితో పోటీపడి పతకాలు సాధించి, అంతర్జాతీయ క్రీడా రంగంలో భారత ప్రతిష్ఠను మరింత పెంచిన భారతీయ క్రీడాకారులందరికీ ముఖ్యమంత్రి గారు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

# పర్యాటక రంగంలో భారీ పెట్టుబడులు

మొదటిపేజీ తరువాయి
చారిత్రక కోటలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసేందుకు పీపీపీ విధానంలో రూ.11 కోట్లతో టెండర్లు పిలిచినట్లు అధికారులు తెలిపారు. టైగర్ టూరిజం కార్యక్రమాలను వెంటనే ప్రారంభించాలని ఉపముఖ్యమంత్రి ఆదేశించారు. నిజాంసాగర్‌లోని నిజాం గెస్ట్‌హౌస్‌ను పర్యాటక అవసరాలకు వినియోగించే అంశాన్ని పరిశీలించాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సూచించారు. మూడు జిల్లాల్లో కారవాన్ పార్కుల ఏర్పాటు ప్రక్రియ వేగవంతం చేయాలని భట్టి విక్రమార్క సూచించారు .

## హైదరాబాద్‌లో కొత్త తరహా దొంగతనాలు.. అలర్ట్‌గా లేకపోతే.. నెక్స్ట్ టార్గెట్ మీరే కావచ్చు..

హైదరాబాద్ నగరంలో రోజురోజుకూ దొంగతనాలు పెరిగిపోతున్నాయి.. ఇప్పటి వరకు ఇళ్ల ముందు పార్క్ చేసిన ద్విచక్ర వాహనాలను మాత్రమే ఎత్తుకెళ్లే దొంగలు ఇప్పుడు రూట్ మార్చి.. ఖరీదైన కార్లపై కన్నేశారు. పక్కాగా రెక్కీ నిర్వహించి, సీసీటీవీల కన్నుగప్పి నిమిషాల వ్యవధిలోనే కార్లను మాయం చేస్తున్నారు. తాజాగా పాతబస్తీలోని ఐఎస్ సదన్ పీఎస్ పరిధిలో ఓ లగ్జరీ కారును కొట్టేశారు కేటుగాళ్లు. బాధితుల సమచారాంతో ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుల కోసం గాలింపు చేపట్టారు.
లగ్జరీ కార్లే టార్గెట్‌గా దొంతనాలకు పాల్పడుతున్న ఘటన హైదరాబాద్‌లోని ఓల్డ్ సిటీ ప్రాంతంలో వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే.. చంపాపేట్ సమీపంలోని న్యూ మారుతీ నగర్, ఒవైసీ హాస్పిటల్ పరిధిలో ఓ ఫార్చ్యూనర్ కారు చోరీకి గురైంది. శనివారం అర్ధరాత్రి సుమారు 3:20 గంటల సమయంలో సమీర్ ఉల్లా అనే వ్యక్తికి చెందిన టయోటా ఫార్చ్యూనర్ లెజెండర్ కారును అజ్ఞాత దొంగలు ఎత్తుకెళ్లారు. బాధితుడు గమనించి చూసేసరికి పార్కింగ్ స్థలంలో కారు కనిపించకపోవడంతో వెంటనే స్థానిక ఐఎస్ సదన్ పోలీసులకు సమాచారం అందించారు.

## తెలంగాణలో అమిత్ షా పర్యటన రద్దు

మొదటిపేజీ తరువాయి
ఇటీవల తెలంగాణకు కొత్తగా నియమితులైన ఇన్‌ఛార్జ్‌లతో భేటీ అయ్యే ఛాన్స్ ఉందని బీజేపీ నేతలు అనుకున్నారు.
అమిత్ షా ఆదివారం తూప్రాన్ మండలంలోని బ్రహ్మణపల్లిలో పర్యటించనున్నారన్న సమాచారం నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లపై ఇప్పటికే తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో ఏఎస్ఎల్ సమావేశం నిర్వహించారు. అమిత్ షా పర్యటనకు సంబంధించిన భద్రతా ప్రణాళిక వేసుకున్నారు. చివరకు అమిత్ షా పర్యటన రద్దయింది.

# ‘బొల్లారం’ కేసు.. దోపిడీలు చేసేందుకే ఆయుధాల చోరీ

మొదటిపేజీ తరువాయి
ధనవంతులను బెదిరించి దోపిడీ చేయాలని నిందితులు కుట్ర చేసినట్లు దర్యాప్తులో తేలింది. ఆయుధాలు కొనుగోలు చేసేందుకు పశ్చిమ బెంగాల్‌కు చెందిన బీర్బల్ షా, అవి దెయ్.. వీరిని సంప్రదించారు. పిస్టల్‌కు రూ.3లక్షలు, లాంగ్ వెపన్‌కు రూ.5 లక్షల చొప్పున ఒప్పందం జరిగింది” అని సీపీ వివరించారు.

# సీజేపీ ఆందోళనలు.. ముంబయిలో 500 మందిపై ఎఫ్ఐఆర్ నమోదు!

మొదటిపేజీ తరువాయి
శివాజీ పార్క్ వద్ద ఆందోళన నిర్వహించిన వారితో పాటు దాదాపు 400-500 మంది గుర్తు తెలియని వ్యక్తులపై శనివారం ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. చట్టవిరుద్ధంగా సమావేశం, ఇతర ఉల్లంఘనలకు సంబంధించిన కేసులను నమోదు చేసినట్లు తెలుస్తోంది.

ఓటర్ల జాబితా సవరణ తీరును తప్పుబట్టడంతో పాటు, సీఈసీ రాజీనామా చేయాలంటూ విపక్ష నేతలు, విద్యార్థులు, యువజన సంఘాల ప్రతినిధులు, కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నాయకులు శుక్రవారం దిల్లీ, ముంబయిల్లో పెద్దఎత్తున గళమెత్తిన విషయం తెలిసిందే. పోలీసులు అనుమతి ఇవ్వకపోయినా ముంబయిలో నిరసన చేపట్టారు. విద్యార్థి సంఘాల నేతలతో పాటు బాలీవుడ్ సీనియర్ నటులు షబానా అజ్మీ, నసీరుద్దీన్ షా తదితరులు ఈ నిరసనల్లో పాల్గొన్నారు.

## ఆ ఎన్నికలన్నీ చట్టవిరుద్ధమే: ఖర్గే

మొదటిపేజీ తరువాయి
ఈవీఎంలను దుర్వినియోగం చేస్తున్నట్లు అధికార పార్టీకి చెందిన నేతలే చెబుతున్నారని చెప్పారు. చట్టవిరుద్ధంగా ఎన్నికైన వాళ్లే ప్రస్తుతం దేశాన్ని పాలిస్తున్నారని ఆక్షేపించారు.

దేశంలో ప్రస్తుతం కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో అనేక అవకతవకలు చోటు చేసుకుంటున్నాయని, ఇది ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తోందని ఖర్గే విమర్శించారు. ‘సర్’ పేరుతో కేంద్ర ప్రభుత్వం అక్రమాలకు పాల్పడుతోందని ఆరోపించారు. ‘సర్’కు వ్యతిరేకంగా ప్రతిపక్షాల నిరసనలు కొనసాగుతాయని చెప్పారు. ఒక్కో బూత్ నుంచి దాదాపు 500 ఓట్లను తొలగిస్తున్నారని, అలా జరిగితే..అది స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నిక ఎలా అవుతుందని ఖర్గే ప్రశ్నించారు. భాజపా, ఆరెస్సెస్‌కు చెందిన కార్యకర్తలు ప్రతి గ్రామానికి వెళ్లి వ్యతిరేక వర్గానికి చెందిన ఓట్లను దగ్గరుండి తొలగిస్తున్నారని ఆరోపించారు.

## ఈనెల 10 నుంచి బతుకమ్మ వేడుకలు 18న ట్యాంక్‌బండ్‌పై సద్దుల బతుకమ్మ

మొదటిపేజీ తరువాయి
ఈ ఏడాది అక్టోబర్ 10వ తేదీ నుంచి 18వ తేదీ వరకు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు కార్యాచరణ సిద్ధం చేసింది. ఇందులో భాగంగా సద్దుల బతుకమ్మ రోజైన అక్టోబర్ 18వ తేదీన హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై వేలాది మంది మహిళలతో భారీ ఉత్సవాన్ని నిర్వహించనున్నారు. బతుకమ్మ వేడుకల ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు శనివారం సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. వివిధ శాఖల కార్యదర్శులు, పోలీసు ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

అక్టోబర్ 18వ తేదీన సద్దుల బతుకమ్మ సందర్భంగా ట్యాంక్‌బండ్‌పై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సీఎస్ సంజయ్ జాజు తెలిపారు. సచివాలయం ఎదురుగా ఉన్న అమరవీరుల స్మారక కేంద్రం నుంచి వేలాది మంది మహిళలు బతుకమ్మలతో ర్యాలీగా బయలుదేరి ట్యాంక్‌బండ్‌కు చేరుకోనున్నారు. మహిళలతో పాటు వందలాది మంది కళాకారులు కూడా ర్యాలీలో పాల్గొని వివిధ జానపద, సాంస్కృతిక కళారూపాలను ప్రదర్శించనున్నారు. ట్యాంక్‌బండ్‌పై ప్రత్యేకంగా ఏర్పాటు చేసే వేదిక వద్ద సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, ప్రముఖులు హాజరుకానున్నారు.

# హైదరాబాద్‌లో విదేశీయులపై పోలీసుల నజర్

మొదటిపేజీ తరువాయి
ఇప్పటికే 49 మంది అక్రమంగా ఉంటున్న విదేశీయులను గుర్తించి హోల్డింగ్ సెంటర్లకు తరలించగా.. 12 మందిని స్వదేశాలకు పంపించారు. తనిఖీల్లో నకిలీ కరెన్సీ, డ్రగ్స్, మోసాలు, వ్యభిచారం వంటి పలు అక్రమ కార్యకలాపాలు వెలుగులోకి రావడంతో పోలీసులు మరింత అప్రమత్తమయ్యారు.

టొలిచౌకి పోలీస్ స్టేషన్-30, లంగర్ హౌస్-6, మెహదీపట్నం-6, రాజేంద్రనగర్-3, బంజారాహిల్స్-2, సైఫాబాద్-1, గుడిమల్కాపూర్-1 విదేశీయుల వివరాలు నమోదయ్యాయి. స్టూడెంట్ వీసాపై ఇండియాకు వచ్చి, వీసా గడువు ముగిసిన తర్వాత కొందరు విదేశీయులు ఆసుపత్రులకు వచ్చే విదేశీ రోగులకు అనువాదకులుగా (ట్రాన్స్‌లేటర్లు), మధ్యవర్తులుగా పనిచేస్తున్నట్లు తేలింది. వీరు రోగుల నుండి భారీగా రుసుము వసూలు చేయడమే కాకుండా, ఆసుపత్రి బిల్లులో దాదాపు 15 శాతం వరకు కమిషన్ పొందుతున్నట్లు గుర్తించారు.
కొందరు విదేశీ మహిళలు వ్యభిచార కార్యకలాపాల్లో పాల్గొంటున్నట్లు వెల్లడైంది. టూరిస్ట్ వీసాపై వచ్చి గడువు ముగిసిన తర్వాత కూడా ఉంటున్న ఒక కెన్యా దేశస్తురాలు వ్యభిచారం చేస్తున్నట్లు గుర్తించారు. ఇళ్లు, ఫ్లాట్లు, హోటళ్లు, గెస్ట్ హౌస్‌లు, సర్వీస్ అపార్ట్‌మెంట్లు.. విదేశీయులకు వసతి కల్పించే వారందరూ తప్పనిసరిగా నిబంధనలను పాటించాలని పోలీసులు సూచించారు. వసతి కల్పించే ముందే విదేశీయుల పాస్‌పోర్ట్, వీసా, ఇతర పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని.. విదేశీయుల నివాస సమాచారాన్ని అధికారులకు తప్పనిసరిగా సమర్పించాలన్నారు.

# ఎస్పీఆర్ హైస్కూల్ యాజమాన్యానికి నల్లగొండ జిల్లా విద్యాశాఖాధికారి తీవ్ర హెచ్చరిక

- 45 రోజులు గడిచినా పేరు మార్పు ప్రతిపాదనలు సమర్పించకపోవడంపై ఆగ్రహం
- కోర్టు ఆదేశాలు ఉల్లంఘిస్తే కరస్పాండెంట్‌పై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవు
- డీఈవో ఉత్తర్వులు
- ఆర్టీఐఎస్ఎస్ ఫిర్యాదుతో కదిలిన విద్యాశాఖ అధికారిక ప్రొసీడింగ్స్ విడుదల
- గుర్తింపు లేని పాఠశాలల్లో పిల్లలను చేర్పించి మోసపోవద్దు: కేతావత్ బాబురామ్ నాయక్

**జన సముద్రం న్యూస్ అక్టోబర్ 3.దేవరకొండ. జిల్లా. నల్గొండ**

నల్లగొండ పట్టణంలోని డీవీకే రోడ్డు మరియు కొండమల్లేపల్లిలలో సర్వేపల్లి రాధాకృష్ణ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న 'ఎస్పీఆర్ హైస్కూల్' అక్రమ నిర్వహణపై జిల్లా విద్యాశాఖాధికారి (డీఈవో) పి. సుశీంద్ర రావు తీవ్రంగా స్పందించారని రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ (ఆర్టీఐఎస్ఎస్) వ్యవస్థాపకుడు మరియు జాతీయ అధ్యక్షుడు కేతావత్ బాబురామ్ నాయక్ తెలిపారు. ఆర్టీఐఎస్ఎస్ సమర్పించిన సమగ్ర ఆధారాలు, వినతిపత్రాల ఆధారంగా జిల్లా విద్యాశాఖ కార్యాలయం అధికారిక ప్రొసీడింగ్స్ (ఆర్సీ నెంబరు: 1455/బి2/2024, తేదీ: 29.09.2026) జారీ చేసిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాబురామ్ నాయక్ మాట్లాడుతూ గౌరవ తెలంగాణ హైకోర్టు తీర్పు (రిట్ పిటిషన్ నెంబరు: 12250/2026), రంగారెడ్డి జిల్లా వాణిజ్య న్యాయస్థానం (కమర్షియల్ కోర్టు) శాశ్వత నిషేధాజ్ఞలు (ఇంజంక్షన్ ఉత్తర్వులు) మరియు పాఠశాల విద్యా





ప్రాంతీయ సంయుక్త సంచాలకుల (ఆర్జేడీఎస్ఈ – హైదరాబాద్) ఆదేశాల ప్రకారం 'ఎస్పీఆర్' అనే పేరును ఉపయోగించకూడదని గతంలోనే స్పష్టమైన ఆదేశాలు వెలువడ్డాయని గుర్తుచేశారు. సదరు పాఠశాల యాజమాన్యం 'ఎస్పీఆర్' పదం లేకుండా నూతన పేరు మార్పు కోసం దరఖాస్తు చేసుకోవాలని విద్యాశాఖ ఆదేశించినప్పటికీ, 45 రోజుల చట్టబద్ధమైన గడువు ముగిసినా ఎలాంటి ప్రతిపాదనలు సమర్పించకుండా యాజమాన్యం ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం వహించిందని జిల్లా విద్యాశాఖాధికారి తమ ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొన్నారని తెలిపారు.
ఇప్పటికైనా 'ఎస్పీఆర్' అనే పేరు వాడకుండా తక్షణమే పేరు మార్పు ప్రతిపాదనలు పంపాలని, అలా చేయని పక్షంలో తలెత్తే తీవ్ర చట్టపరమైన పరిణామాలకు కరస్పాండెంట్ వ్యక్తిగతంగా బాధ్యత వహించాల్సి ఉంటుందని మరియు పాఠశాల గుర్తింపు రద్దు కోసం ఆర్జేడీఎస్ఈ హైదరాబాద్ కార్యాలయానికి తదుపరి నివేదిక పంపుతామని డీఈవో ప్రొసీడింగ్స్‌లో గట్టిగా హెచ్చరించినట్లు ఆయన వెల్లడించారు. అనధికార పాఠశాలను తక్షణమే సీజ్ చేసి మూసివేయాలి:విద్యాశాఖ నుండి నూతన పేరుతో అధికారిక అనుమతులు లేకుండా, న్యాయస్థానాల ఆదేశాలను ఉల్లంఘిస్తూ పాఠశాల తరగతులు నడపడం మరియు కొత్త విద్యార్థుల ప్రవేశాలు (అడ్మిషన్లు) చేపట్టడం ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం (ఆర్టీఈ చట్టం – 2009) ప్రకారం తీవ్రమైన చట్టవిరుద్ధ చర్య అని బాబురామ్ నాయక్ స్పష్టం చేశారు. వీటికి తోడు కొండమల్లేపల్లి క్యాంపస్ స్థానిక చెరువు యొక్క పూర్తి నీటి మట్టం (ఎఫ్‌టీఎల్) బఫర్ జోన్ ముంపు ప్రాంతంలో అక్రమంగా నిర్మించబడిందని, కనీస అగ్నిమాపక రక్షణ (ఫైర్ ఎన్‌ఓసీ) అనుమతులు లేకుండా ప్రమాదకరంగా అక్రమ బాలుర హాస్టల్‌ను నడుపుతున్నారని ఆరోపించారు. తల్లిదండ్రులు ఇలాంటి వివాదాస్పద మరియు గుర్తింపు లేని సంస్థలలో పిల్లలను చేర్పించి మోసపోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. కోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తున్న పాఠశాల ప్రాంగణాలను, అక్రమ హాస్టల్‌ను తక్షణమే అధికారులు భౌతికంగా సీజ్ చేసి మూసివేయాలని డిమాండ్ చేశారు. విద్యా హక్కు చట్టం సెక్షన్ 18(5) నిబంధనల ప్రకారం ఉల్లంఘన జరిగిన ప్రతి రోజుకు పది వేల రూపాయల (?10,000) చొప్పున లెక్కించి పూర్తి జరిమానా వసూలు చేయాలని, తప్పుడు ప్రచారాలతో తల్లిదండ్రులను మోసగించిన కరస్పాండెంట్‌పై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 318(4) కింద క్రిమినల్ చీటింగ్ కేసు నమోదు చేయాలని కోరారు. లేనిపక్షంలో కలెక్టరేట్ ప్రజావాణి ద్వారా జిల్లా కలెక్టర్‌ను కలిసి, హైకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ (కంటెంప్ట్ ఆఫ్ కోర్ట్) దాఖలు చేస్తామని హెచ్చరించారు.

# రీజెంట్ సీడ్స్ వారి హైబ్రిడ్ మొక్కజొన్న బ్రిగేడ్--51తో సాగులో ఆకుల స్వామి విజయగాథ

- బ్రిగేడ్--51తో మొక్కజొన్నకు కొత్త ఊపు

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 3**

మంచి విత్తనం.. మెరుగైన దిగుబడి..
రైతు చేతిలో మంచి ఫలితం!
మొక్కజొన్న సాగులో నాణ్యమైన విత్తన ఎంపిక కీలకమని రైతు ఆకుల స్వామి చెబుతున్నారు. సిద్దిపేట జిల్లా ఇబ్రహీంనగర్‌కు చెందిన తాను రీజెంట్ సీడ్స్‌కు చెందిన బ్రిగేడ్--51 హైబ్రిడ్ మొక్కజొన్న విత్తనాలను సాగులో ఉపయోగించగా, పంట మంచి పెరుగుదలతో పాటు ఆశాజనకమైన దిగుబడి వచ్చిందని తెలిపారు.
"కంకులు బాగున్నాయి. ఎర్రటి గింజలు నిండుగా వచ్చాయి
రైతు ఆకుల స్వామి
బ్రిగేడ్--51 విత్తనాలతో మా పొలంలో మొక్కల పెరుగుదల బాగా కనిపించింది. కంకులు నిండుగా, గింజలు బాగుండడంతో పంటపై సంతృప్తి కలిగింది. సరైన యాజమాన్య పద్ధతులతో సాగు చేస్తే ఈ రకం రైతులకు ఉపయోగకరంగా ఉంటుందని నా అనుభవం చెబుతోంది. మొక్కజొన్న సాగు చేసే రైతులు నాణ్యమైన విత్తనాన్ని ఎంచుకోవాలి. మా పొలంలో బ్రిగేడ్--51



మంచి ఫలితాన్ని ఇచ్చింది అని ఆకుల స్వామి పేర్కొన్నారు.
బ్రిగేడ్--51.. రైతు పొలంలో కొత్త నమ్మకం
బ్రిగేడ్--51ను హై యీల్డింగ్ హైబ్రిడ్, బోల్డ్ గ్రెయిన్స్, స్ట్రాంగ్ ప్లాంట్స్, వైడ్ అడాప్టబిలిటీ వంటి లక్షణాలతో రెజెంట్ సీడ్స్ బాగుందని రైతు స్వామి అన్నారు. తెగుళ్లను తట్టుకొని మంచి ఫలితాన్నిస్తుందని పేర్కొన్నారు.
రైతు పొలంలో కనిపించే ఫలితమే మా నమ్మకం
బ్రిగేడ్--51ను ఉపయోగించిన రైతుల అనుభవాలు, పొలాల పనితీరుపై అవగాహనతో విత్తన ఎంపిక చేసుకోవాలని వ్యవసాయ రంగ నిపుణులు, బ్రిగ్రేడ్ విత్తన కంపెనీ నిర్వాహకులు సూచిస్తున్నారు.
బ్రిగేడ్--51.. మొక్కజొన్నలో దిగుబడి దిశగా మరో అడుగు!



బ్రిగేడ్--51 సత్తా!
మంచి పెరుగుదల.. నిండైన కంకులు.. ఆశాజనక దిగుబడి వచ్చాయని రైతు ఆకుల స్వామి పేర్కొన్నారు.
రైతుకు ఆర్థిక పరిపుష్టి అందిస్తాం... రీజెంట్ సీడ్స్ ఎండి నాగరాజ
రైతులకు ఆర్థిక పరిపుష్టిని అందించేందుకే తాము నిరంతరం కృషి చేస్తున్నామని లిరీజెంట్ సీడ్స్ ఎండి నాగరాజు పేర్కొన్నారు. లి శనివారం ఆయన సిద్దిపేట జిల్లా ఇబ్రహీం నగర్ రైతు ఆకుల స్వామి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. మేలురకమైన మొక్కజొన్న విత్తనాలను అందించి రైతులను అధిక దిగుబడులు అందించడమే తమ లక్ష్యం అని వారన్నారు ఆయన వెంట రీజెంట్ సీడ్స్ డైరెక్టర్ నరేంద్ర సేతియా, రీజెంట్ సీడ్స్ సేల్స్ ఆఫీసర్ జైపాల్ రెడ్డి, వేణుగోపాల్ పాల్గొన్నారు

# గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు

- రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల టౌన్ లో వికాస్ డిగ్రీ కాలేజ్లో ఎం ఎస్ ఎఫ్ విద్యార్థినీ విద్యార్థులతో, హలో విద్యార్థి చలో హైదరాబాద్ అక్టోబర్ 6న ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే ఎం ఎస్ ఎఫ్ జాతీయ ప్రతినిధులు సదస్సు పోస్టర్లను ఆవిష్కరించడం జరిగినది.

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా**



**ప్రతినిధి అక్టోబర్ 3**

రాజన్న సిరిసిల్ల జిల్లా లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పుట్ట రవి మాదిగ జిల్లా ఇన్చార్జ్ పాల్గొని మాట్లాడుతూ.. చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు నిరుద్యోగులుగానే మిగిలిపోతున్నారు రాష్ట్రంలో పరిపాలన వ్యవస్థ అష్టవేతంగా మారింది విద్యార్థిని విద్యార్థులపై నిఘా వ్యవస్థ విఫలమై ఈరోజు విద్యార్థులు డ్రగ్స్కి గంజాయికి బానిసలై తల్లిదండ్రుల ఆశలు నిరాశలై చివరి శ్వాస వరకు చూస్తున్నారు విద్యార్థినిలు హత్యలు ఈ రాష్ట్రంలో హత్యలు అత్యాచారాలు మానభంగాలు అధికంగా పెరిగిపోయినాయి ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగడుతూ అక్టోబర్ 6న జరిగే మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఎం ఎఫ్ ఎస్ ఆధ్వర్యంలో జరిగే జాతీయ ప్రతినిధుల సదస్సును విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిస్తున్నా ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న ఎం ఎస్ ఎఫ్ విద్యార్థులు ఆశ్రిత, ఎలగందుల చిత్రలేఖ, కనకం అఖిల, పసుల శృతి, గొర్రె నరేష్, కొమ్ము నిఖిల్, వడ్లూరి కిరణ్, మరియు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా నాయకులు ఖానాపూర్ లక్ష్మణ్ మాదిగ, ఎలగందుల బిక్షపతి మాదిగ, దొబ్బల ఆనంద్ మాదిగ, అవునూరి మధు మాదిగ, మండల అధ్యక్షులు,ఎల్లం మాదిగ, అక్కనపల్లి సురేష్ మాదిగ, కట్కూరి ప్రశాంత్ మాదిగ, ముత్యంరాజు మాదిగ, ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు

# ఓయూ సభను విజయవంతం చేయాలి

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 3**

ఉస్మానియా యూనివర్సిటీలో ఈ నెల 6న నిర్వహించనున్న మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎమెసేఫ్) జాతీయ ప్రతినిధుల సదస్సును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రుద్రంగి మండల ఇంచార్జ్ దయ్యాల నారాయణ మాదిగ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా దయ్యాల నారాయణ మాట్లాడుతూ..మాదిగ ఉప కులాల హక్కుల సాధన కోసం,ఎస్సీ వర్గీకరణ త్వరితగతిన అమలు కావడం కోసం విద్యార్థి లోకం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మార్గనిర్దేశంలో ఓయూలో జరిగే ఈ జాతీయ సదస్సు అత్యంత ప్రాధాన్యత సంతరించుకుందని పేర్కొన్నారు.విద్యా రంగంలో మాదిగ విద్యార్థుల హక్కుల సాధనపై ఈ సభలో చర్చించనున్నట్లు తెలిపారు.రుద్రంగి మండలం నుండి మాదిగ బంధువులు, మేధావులు, యువకులు



మరియు విద్యార్థి నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ సదస్సును విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షుడు సింగారపు గంగాధర్,ఎంఎస్పి మండల అధ్యక్షుడు దయ్యాల నరేష్,ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు రోమల అశోక్ మండల అధికార ప్రతినిధి దయ్యాల రమేష్,గౌరవ అధ్యక్షులు తర్రే మనోహర్,దయ్యాల పెద్దులు కార్యవర్గ సభ్యులు దయ్యాల శ్రీనివాస్,అక్కేనపల్లి దేవయ్య,నేరాళ్ల శ్రీనివాస్ అక్కినపల్లి నరేష్ రాగుట్ల గంగరాజం, సింగారపు శ్రీనివాస్,దయ్యాల దినేష్, తదితరులు పాల్గొన్నారు

# 30 ఏళ్ల సేవా ప్రస్థానానికి వేడుకలు.. థాన్ ఫౌండేషన్ వ్యవస్థాపక దినోత్సవం

**మల్కాజిగిరి03 అక్టోబర్ (జనసముద్రం న్యూస్):**

మల్కాజిగిరి నియోజకవర్గం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూ నగర్‌లో థాన్ ఫౌండేషన్ 30వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి కలాంజియం లీడర్లు, సంఘాల సభ్యులు, సమైక్య సిబ్బంది హాజరయ్యారు.
జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో సంస్థ మూడు దశాబ్దాలుగా చేపడుతున్న సేవా కార్యక్రమాలను గుర్తు చేసుకున్నారు. ముఖ్యంగా పేదరిక నిర్మూలన, మహిళా సాధికారత, ఆర్థిక సమగ్రత, జీవనోపాధుల అభివృద్ధి, బీమా, సామాజిక భద్రత వంటి రంగాల్లో అందిస్తున్న సేవలను వివరించారు.
మహిళలకు ఆర్థిక అవకాశాలు కల్పించడం, స్వయం ఆధారిత జీవనోపాధులను



ప్రోత్సహించడం, కుటుంబాల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచే కార్యక్రమాల్లో కలాంజియం సంఘాల పాత్రను ఈ సందర్భంగా ప్రస్తావించారు.
ఈ కార్యక్రమంలో కలాంజియం సమైక్య బోర్డు లీడర్లు అనిత, నవనీత, పుష్ప, రజిత, మాధవిలత, పుష్పలత, సమైక్య సిబ్బంది చంద్రిక, జ్యోతి, శారద, స్వరూప, పద్మ, శ్రావణితో పాటు కలాంజియం సంఘాల లీడర్లు, సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజాసేవలో చెరగని ముద్ర:మాజీ సర్పంచ్ వేమారెడ్డి మృతి

**ఎల్కతుర్తి, అక్టోబర్ 3 (జనసముద్రం)**

హనుమకొండ జిల్లా
ఎల్కతుర్తి గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సురవరం వేమారెడ్డి (82) శనివారం హనుమకొండలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన మృతితో ఎల్కతుర్తి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.వేమారెడ్డి కాంగ్రెస్ పార్టీకి సుదీర్ఘకాలం సేవలందించిన సీనియర్ నాయకుడిగా గ్రామ ప్రజలకు సుపరిచితులు. కాంగ్రెస్ పార్టీకి ఆదరణ తక్కువగా ఉన్న సమయంలోనే పార్టీ సభ్యత్వం స్వీకరించి, పార్టీ అభ్యున్నతికి కృషి చేశారు.అనంతరం ఎల్కతుర్తి గ్రామ సర్పంచ్‌గా ఐదేళ్లపాటు పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి పలు అభివృద్ధి, సేవా కార్యక్రమాలకు కృషి చేశారు.ప్రజలతో మమేకమై గ్రామ సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేసిన నాయకుడిగా వేమారెడ్డికి ప్రత్యేక గుర్తింపు ఉంది.ఆయన మృతి



కాంగ్రెస్ పార్టీకి, ఎల్కతుర్తి గ్రామానికి తీరని లోటని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పేర్కొన్నారు.వేమారెడ్డి కాంగ్రెస్ పార్టీకి అందించిన సేవలు, గ్రామ ప్రజల కోసం చేసిన కృషి ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయని వారు అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే శక్తి, మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు.

# గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు రిమాండ్ కు తరలింపు : ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఓ. వెంకటేష్

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 3**

ఎల్లారెడ్డిపేట
తేదీ 26.08.2026 రోజున శ్రీ రామోజి రాజేష్,తండ్రి శ్రీనివాస్,గ్రామం గొల్లపెల్లి అనునతడు తన స్నేహితుడు అయిన పిట్ల నర్సింలు,అలియాస్ జిన్న, తండ్రి యాదయ్య, వయస్సు 29 సంవత్సరాలు, కులం ముదిరాజ్, గ్రామం మద్దికుంట ముస్తాబాద్ మండలం అను అతడి వద్ద గంజాయి కొనుగోలు చేసి తాను తాగడమే కాకుండా మిగిలిన దానిని అలవాటు ఉన్నవారికి అమ్ముతున్నడనీ అతనిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా, ఆ సమయంలో పిట్ల నర్సింలు తప్పించుకొని తిరగగా నమ్మదగిన సమాచారంతో ఈ రోజున పిట్ల నర్సింలు ని అతని ఇంటి వద్ద పట్టుకొని విచారించగా అతడు హైదరాబాద్ లో కారు డ్రైవింగ్ చేసుకుంటూ వుంటానని, జల్సాలకి అలవాటు పడి గుర్తు తెలియని వ్యక్తి వద్ద గంజాయిని కొని ఇంటికి వచ్చినప్పుడు అవసరం ఉన్నవారికి అమ్మేవాడని, ఇట్టి క్రమంలో తాను ఇంటికి వచ్చినప్పుడు



గొల్లపల్లి గ్రామానికి చెందిన శ్రీరామోజీ రాజేష్ కు అమ్మినానని తెలిపినాడు. పిట్ల నర్సింలు వద్ద గల ఫోను ని సీజ్ చేసి అరెస్టు చేసి రిమాండ్ కి పంపనయినదని ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఓ.వెంకటేష్ గారు తెలిపినారు.ఈ సందర్భంగా ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఓ. వెంకటేష్ గారు మాట్లాడుతూ, గంజాయి వంటి మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలపై పోలీసుల నిఘా కొనసాగుతుందని, ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు

# బ్రాహ్మణ గౌరారంలో రీ-సర్వే పనుల పరిశీలన

**గ్రామ సరిహద్దుల డీమార్కేషన్‌ను పరిశీలించిన ఆర్డీఓ**

**జన సముద్రం న్యూస్ ।నల్లగొండ । నాంపల్లి । అక్టోబర్ 3**

నాంపల్లి మండలం బ్రాహ్మణగౌరారం గ్రామంలో రీ-సర్వేలో భాగంగా చేపడుతున్న గ్రామ సరిహద్దుల డీమార్కేషన్ (హద్దుల నిర్ధారణ) ప్రక్రియను ఆర్డీఓ చందూర్ మేడం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.తహసీల్దార్ సర్వేయర్ జీపీఓలతో కలిసి గ్రామ సరిహద్దుల గుర్తింపు పనులను పరిశీలించి సర్వే ప్రక్రియకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.
రీ-సర్వేలో భాగంగా గ్రామ పరిధిలోని సరిహద్దులను క్షేత్రస్థాయిలో గుర్తిస్తూ అందుబాటులో ఉన్న అధికారిక రికార్డులతో వివరాలను సరిపోల్చే ప్రక్రియను అధికారులు కొనసాగిస్తున్నారు.ఈ సందర్భంగా సరిహద్దుల



నిర్ధారణలో ఖచ్చితత్వం పాటించాలని రికార్డుల ఆధారంగా సర్వే పనులను పకడ్బందీగా నిర్వహించాలని ఆర్డీఓ సూచించారు.గ్రామ సరిహద్దుల డీమార్కేషన్ పూర్తయిన అనంతరం రీ-సర్వే రికార్డుల నిర్వహణకు మరింత స్పష్టత ఏర్పడనుంది.భూ వివరాలు గ్రామ సరిహద్దులకు సంబంధించిన అంశాల్లో భవిష్యత్తులో సమస్యలు తలెత్తకుండా నిబంధనల ప్రకారం ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులు చర్యలు చేపడుతున్నారు.
ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సర్వేయర్ జీపీఓలు తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఈ నెల 5న ప్రజావాణి కార్యక్రమం రద్దు,

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 3, 2026:**

నిర్మల్ జిల్లాలో ఈ నెల 5వ తేదీన ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లా సమావేశానికి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరవుతున్నందున



జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని, ఈ నెల 12వ తేదీ నుండి యధాతథంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని తెలిపారు.

# దళిత మహిళపై దాడి.. పోలీస్‌స్టేషన్ ఎదుట ఎమ్మార్పీఎస్ నిరసన

**•నిందితుడిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలి**

**చింతపల్లి, అక్టోబర్ 3, శనివారం (జనసముద్రం న్యూస్ ప్రతినిధి):**



చింతపల్లి మండలం పీ.కే. మల్లెపల్లి గ్రామంలో గ్రామసభ సందర్భంగా దళిత మహిళ, వీఓఏ గనిపల్లి మాధవిపై జరిగిన దాడిని ఎమ్మార్పీఎస్ చింతపల్లి మండల నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనకు నిరసనగా శనివారం చింతపల్లి పోలీస్‌స్టేషన్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు..ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ చింతపల్లి మండల అధ్యక్షుడు నల్ల ఆంజనేయులు మాదిగ మాట్లాడుతూ.. గ్రామసభ సందర్భంగా గనిపల్లి మాధవిని అసభ్య పదజాలంతో దూషిస్తూ దాడికి పాల్పడిన ఘటన తీవ్రంగా ఆందోళన కలిగిస్తోందన్నారు. ఘటనకు సంబంధించిన వీడియో కూడా వెలుగులోకి వచ్చిందని, దళిత మహిళపై బహిరంగంగా దాడి చేయడం ప్రజాస్వామ్య సమాజంలో ఏమాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు గ్రామసభలు ప్రజాస్వామ్యబద్ధంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాల్సి ఉండగా, ఒక మహిళను కులపరంగా అవమానించడం, అసభ్య పదజాలంతో దూషించడం, దాడికి పాల్పడటం తీవ్రంగా ఖండించాల్సిన విషయమన్నారు. బాధితురాలికి న్యాయం జరిగేలా అధికారులు, పోలీసులు తక్షణమే స్పందించాలని కోరారు.ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంతో పాటు వర్తించే ఇతర చట్టాల కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత దళిత మహిళకు తక్షణ రక్షణ కల్పించడంతో పాటు, ఆమెకు న్యాయం జరిగేలా పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా నల్ల ఆంజనేయులు మాట్లాడుతూ.. దళితులు, గిరిజనులపై దాడులు జరిగినప్పుడు పోలీసులు చట్టప్రకారం కఠినంగా వ్యవహరించి బాధితులకు తక్షణ న్యాయం అందించాల్సిన బాధ్యత ఉందన్నారు. నల్లగొండ జిల్లాలో దళితులు, గిరిజనులపై జరుగుతున్న ఘటనలను అరికట్టేందుకు పోలీసు యంత్రాంగం మరింత సమర్థవంతంగా పనిచేయాలని కోరారు. అదేవిధంగా నల్లగొండ జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా పర్యవేక్షించి జిల్లాలో దళితులు, గిరిజనులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు చట్టపరమైన రక్షణ, న్యాయం అందేలా ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వింజమూరి కృష్ణ మాదిగ, వర్కాల సర్పంచ్ కృష్ణయ్య, మాజీ మండల అధ్యక్షుడు ఎర్ర వెంకటయ్య, జిల్లా కార్యదర్శి వెంకటరమణ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు సంధ్య యేసు, జిల్లా నాయకులు వింజమూరి రవి, దళిత ఉద్యోగ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆరెకంటి యాదయ్య, వార్డు సభ్యుడు సైదులు, ఆరెకంటి మురళి మాదిగ, గార్లపాటి వెంకటయ్య, ఏర్పుల డావలయ్య, ఎర్ర కిరణ్, ఎర్ర రాకేష్, ఏర్పుల జంగయ్య, పోలే లాలయ్య, వింజమూరి నరసింహ, కర్నాటి లక్ష్మయ్య, సురేష్, పోలే యాదయ్య తదితర ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు

# పెండింగ్ దరఖాస్తుల సత్వర పరిష్కారానికి చర్యలు

**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతి నిధి అక్టోబర్ 3, 2026:**





పెండింగ్ దరఖాస్తుల సత్వర పరిష్కారానికి అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ అధికారి మోతీరామ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి అన్ని మండలాల తహసిల్దార్లు, ఉపతహసిల్దార్లు, మండల సర్వేయర్లతో రెవెన్యూ శాఖకు సంబంధించిన వివిధ అంశాలు, పెండింగ్ దరఖాస్తులు, భూ సమస్యల పరిష్కారం, భూ రీ-సర్వే ప్రక్రియ, భూ భారతి దరఖాస్తులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వి. రాములు, మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజావాణి ద్వారా వచ్చిన పెండింగ్ దరఖాస్తులను మండల, ఆర్.డి.ఓ., మున్సిపల్ కార్పొరేషన్ తదితర స్థాయిలలో పరిశీలించి, జిల్లా స్థాయిలో పరిష్కరించవలసిన అంశాలను వేగంగా క్లియర్ చేయాలని, మీ సేవా పోర్టల్‌లో భూ సంబంధిత డాక్యుమెంట్ల అప్‌డేషన్ ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలోని 81 గ్రామాలలో నిర్వహిస్తున్న రీ-సర్వే ప్రక్రియను ప్రామాణిక నిర్వహణ విధానం ప్రకారం కొనసాగించాలని, రీ-సర్వేకు సంబంధించిన సర్వే రికార్డులు, మ్యాపులు, టీపన్‌లు, షెడ్యూల్, సమావేశాల మినిట్స్, ప్రొసీడింగ్స్ తదితర రికార్డులను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. అన్ని మండలాల తహసిల్దార్లు, సర్వేయర్లు నిర్దేశిత ఎస్.ఓ.పి.ను తప్పనిసరిగా పాటించాలని, రోవర్, గ్రౌండ్ కంట్రోల్ పాయింట్ల ఆధారంగా సర్వేను శాస్త్రీయంగా నిర్వహించాలని సూచించారు. ఫారం-9, ఫారం-10 నోటీసులు, సరిహద్దుల నిర్ధారణ, భూ సర్వే తదితర ప్రక్రియలను నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని తెలిపారు. రీ-సర్వే ప్రక్రియపై రైతులకు అవగాహన కల్పిస్తూ, గ్రౌండ్ ట్రూతింగ్ కార్యక్రమాన్ని పహాణీలు, భూ యాజమాన్య పత్రాలు, ఈ-ల్యాండ్ డాక్యుమెంట్ల సహకారంతో నిర్వహించాలని సూచించారు. గ్రౌండ్ ట్రూతింగ్‌లో గుర్తించిన సమస్యలను సంబంధిత తహసిల్దార్ స్థాయిలో పరిష్కరించి, ఫామ్ ద్వారా క్లెయిమ్స్, అభ్యంతరాలు, అప్పీళ్లను నిబంధనల ప్రకారం స్వీకరించి పరిష్కరించాలని తెలిపారు. రీ-సర్వేలో అభ్యంతరాల పరిష్కారం, ఫీల్డ్ వాలిడేషన్, సర్వే నిర్ధారణ తదితర అంశాలను సంబంధిత అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని తెలిపారు. నోటిఫై చేసిన గ్రామాల జాబితా, సర్వే బృందాల ఉత్తర్వులు, సంప్రదింపు నంబర్లు, రోజువారీ లక్ష్యాలు, అవసరమైన పరికరాలు, ప్రభుత్వ భూములు/భూ రికార్డులు, తాజా పహాణీలు, సంబంధిత ఫారాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. సాదాబైనామా పెండెన్సీపై మండలాల వారీగా సమీక్ష నిర్వహించి, ఆమోదించినవి, తిరస్కరించినవి, తిరస్కరణకు గల కారణాలు, అందిన దరఖాస్తుల సంఖ్య తదితర వివరాలతో సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని తెలిపారు. గ్రామాల వారీగా రైతుల వివరాలు, భూమి వివరాలు, దరఖాస్తుల స్థితిగతులతో కూడిన అబ్స్ట్రాక్ట్‌ను సిద్ధం చేయాలని తెలిపారు. జిల్లాలోని 22-ఏ కు సంబంధించిన సమస్యలపై జిల్లా స్థాయిలో పరిష్కరించిన అంశాలు, పెండింగ్‌లో ఉన్న అంశాలు, వాటి ప్రస్తుత స్థితిగతులతో కూడిన నివేదికను సిద్ధం చేయాలని సూచించారు. 2025 కు ముందు, 2025 తర్వాత నమోదైన కేసుల వివరాలను వేర్వేరుగా పరిశీలించి, వ్యవసాయ భూముల విస్తీర్ణం, రహదారులు, భవనాలు, నిర్మాణాలు తదితర అంశాలకు సంబంధించిన వివరాలను సరిపోల్చి సమగ్ర నివేదిక రూపొందించాలని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న భూ భారతి దరఖాస్తులను నియోజకవర్గాల వారీగా గుర్తించి, వాటి పరిష్కార స్థితి, పెండింగ్‌కు గల కారణాలను నమోదు చేయాలని తెలిపారు. పెండింగ్ దరఖాస్తులను క్రమబద్ధంగా పరిశీలించి, నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. రెవెన్యూ, అటవీ శాఖల మధ్య ఉన్న భూ సరిహద్దు వివాదాలను మండలాల వారీగా గుర్తించి, ప్రస్తుతం ఉన్న కేసులు, కోర్టు కేసులు, ముఖ్యమైన/ప్రాధాన్యత కలిగిన కేసుల వివరాలను సమగ్రంగా సిద్ధం చేయాలని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ వివాదాల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గుడ్లవల్లేరు మండలంలో పల్లె పండగ 3.0 అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శంకుస్థాపన

**జన సముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.03.**



దోకిపర్రులో రూ.65 లక్షలు, కౌతవరంలో రూ.30 లక్షలు, ఎన్టీఆర్ నగర్ కాలనీలో రూ.75 లక్షలతో రోడ్ల నిర్మాణ పనులకు భూమిపూజ

మొత్తం రూ.1.70 కోట్లతో మూడు ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రాము...

చాలాకాలంగా ఉన్న రహదారి సమస్యలకు పరిష్కారం...ఎమ్మెల్యే రాముకు, కూటమి ప్రభుత్వానికి గ్రామస్థుల కృతజ్ఞతలు

కూటమి ప్రభుత్వం రెండున్నరేళ్లలో గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం:ఎమ్మెల్యే రాము

సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో సంక్షేమంతో పాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యం...

గుడివాడ నియోజకవర్గంలో పల్లె పండగ 3.0 అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా గుడ్లవల్లేరు మండలంలోని పలు గ్రామాల్లో చేపట్టనున్న అభివృద్ధి పనులకు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శంకుస్థాపన చేశారు. కూటమి నాయకులతో కలిసి దోకిపర్రు, కౌతవరం, గుడ్లవల్లేరు ఎన్టీఆర్ నగర్ కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే రాము ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు భూమిపూజ నిర్వహించారు.

దోకిపర్రు గ్రామంలో రూ.65 లక్షలతో, కౌతవరం గ్రామంలో రూ.30 లక్షలతో, గుడ్లవల్లేరు ఎన్టీఆర్ నగర్ కాలనీలో రూ.75 లక్షలతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రాము శంకుస్థాపన చేశారు. గ్రామాల్లో చాలా కాలంగా ఉన్న రహదారుల సమస్యలకు పరిష్కారం లభిస్తుండటంతో స్థానిక ప్రజలు, గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు. అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాముకు, కూటమి ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ....ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా పల్లె పండగ 3.0 ద్వారా పెద్ద ఎత్తున రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నామని తెలిపారు. గతంలో సరైన రహదారి సౌకర్యం లేని అనేక గ్రామాలను గుర్తించి, దశలవారీగా ఆయా ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయిస్తున్నట్లు చెప్పారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నరేళ్ల కాలంలో గుడివాడ నియోజకవర్గంలో గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్, ఇతర మౌలిక వసతులను మెరుగుపరచడంతో పాటు ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తున్నామని చెప్పారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగుతోందని రాము అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు బలోపేతమైతే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు వ్యవసాయం, వ్యాపారం, రవాణా రంగాలకు కూడా ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాల్లో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, గుడ్లవల్లేరు మండల పార్టీ అధ్యక్షుడు పోలవరపు వెంకటరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరి రవి, వల్లభనేని వెంకటరావు, టిడిపి నాయకులు కొసరాజు బాపయ్య చౌదరి,వల్లభనేని సుబ్బారావు, చేకూరు జగన్మోహన్రావు, తూము పద్మజ, శ్రీ కొండలమ్మ ఆలయ కమిటీ చైర్మన్ ఈడే మోహన్, అట్లూరి శ్రీరామచంద్ర ప్రసాద్, కొడాలి రామరాజు , జేఎస్పి తోట చిన్నారి, డిసి చాపరాల సుధాకర్, వల్లభనేని సీతారాం, చాపరాల రాజా, చాపరాల బాలాజీ, నరేష్, జూపూడి నాగభూషణం, వల్లభనేని సుబ్బారావు చౌదరి, కంతేటి సుబ్బారావు,కళ్యాణపు నబాబు, అబ్దుల్ సత్తార్, పెన్నేరు రమేష్, మల్లిపెద్ది సుబ్రహ్మణ్యం, పిచ్చేశ్వరరావు, పేర్ని జగన్, సూరపనేని పరంధామయ్య,కాగిత నరేంద్ర, బొర్రా ప్రసాద్, బాబి, అట్లూరి స్వరూప్,గోవాడ శివ, ఈడే కృష్ణ, బెల్లంకొండ ఏడుకొండలు, గరికపాటి బ్రదర్స్, పాగోలు అనిల్, పామర్తి సత్తిబాబు, తోట మల్లి, వీరమాచనేని శివప్రసాద్,వీరమాచనేని నాగ జయరాం, మురళీకృష్ణ, శశికళ, శ్రీమన్నారాయణ, కంచర్ల ప్రకాష్, జోజి,సజ్జ రాజభూషణం,బెనర్జీ, ఇమ్రాన్, డి ఈ పంచాయతీ రాజ్, బి. రవి, తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కు దళిత సంఘం నేతల అభినందన సత్కారం.

**జన సముద్రం న్యూస్,పినపాక నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 3.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , పినపాక మండల నూతన తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన అప్క రమేష్ ను ఏజెన్సీ దళిత హక్కుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోంపల్లి తిరుపతి ఆధ్వర్యంలో సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.మండలంలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, అర్హులైన వారికి పథకాల ప్రయోజనాలు అందేలా చూడాలని సంఘం నాయకులు తహసీల్దార్‌ను కోరారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శకంగా పాలనా సేవలు అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను నిబంధనల మేరకు పరిష్కరించేందుకు కృషి చేస్తానని, అర్హులైన దళితులకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకుంటానని అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల సహకారంతో మండల అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గంట ఎర్రయ్య, కోడి రెక్కల ప్రవీణ్, సోంపల్లి ముతేష్, సోంపల్లి సాయి, మేడి శీను, ఏజెన్సీ దళిత సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఉషు పోటీల్లో నేదునూరు విద్యార్థిని సత్తా

**స్వర్ణ పతకం కైవసం.. జాతీయస్థాయి పోటీలకు వైష్ణవి అర్హత**

**కందుకూరు న్యూస్ (అక్టోబర్ 3)జనసముద్రం**



నేదునూరు గ్రామానికి చెందిన మోడల్ స్కూల్ పదో తరగతి విద్యార్థిని భత్క వైష్ణవి రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ ఉషు పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి స్వర్ణ పతకం సాధించింది. పోటీల్లో ప్రతిభను చాటిన వైష్ణవి ఈ విజయంతో జాతీయస్థాయి ఉషు పోటీలకు అర్హత సాధించింది.

జమ్మూ కాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో నిర్వహించనున్న జాతీయస్థాయి ఉషు పోటీల్లో వైష్ణవి తెలంగాణ రాష్ట్రం తరఫున పాల్గొననుంది. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థిని రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఈ సందర్భంగా నేదునూరు గ్రామ వార్డు సభ్యులు కల్యాణకర్ వరుణ్ కుమార్, బాబు ప్రవీణ్ యాదవ్, గ్రామ యువకుడు కంచర్ల శ్రీశైలం వైష్ణవిని అభినందించారు. జాతీయస్థాయి పోటీల్లోనూ విజయం సాధించి గ్రామానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# పశువుల పెంపకానికి ప్రభుత్వ ప్రోత్సాహం : వెటర్నరీ ఏడి ఠాగూర్.

**జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, అక్టోబర్ 3.**



వి బి జి రాంజీ పథకం ద్వారా మండల వ్యాప్తంగా ఉన్న రైతులు తమ వద్ద ఉన్న మేకలు ,గొర్రెలు, పశువుల కోసం షెడ్లను నిర్మించుకోవచ్చని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఠాగూర్ తెలిపారు. పినపాక మండల కేంద్రంలోని పశు వైద్యశాలను సందర్శించి రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా పశువుల పెంపకం ద్వారా రైతులు అదనపు ఆదాయం పొందేందుకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అర్హులైన రైతులకు పథకాలపై పూర్తి అవగాహన కల్పించి, వాటి ప్రయోజనాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. పశువుల ఆరోగ్య పరిరక్షణ, సకాలంలో వైద్య సేవలు, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. పశు వైద్యశాలలో అందుతున్న వైద్య సేవలు, రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. పశుపోషకులకు నాణ్యమైన సేవలు అందించడంలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పశువుల వైద్యులు శిరీష, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# జైపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా జాతీయ వన్యప్రాణి వారోత్సవాలు,




**అడవులు, వన్యప్రాణుల సంరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 3,2026:**



జైపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ వన్యప్రాణి వారోత్సవాల వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్, కళాశాల యాజమాన్యం సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులకు అడవుల ప్రాముఖ్యత, వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన కల్పించారు.కళాశాల ప్రిన్సిపాల్ డి. రాజ్యలక్ష్మి మాట్లాడుతూ మానవాళి మనుగడకు అడవులు, ప్రాణికోటి అత్యంత కీలకమని అన్నారు. పర్యావరణ సమతుల్యతను కాపాడాల్సిన బాధ్యత నేటి యువతపై ఉందని, ప్రతి పౌరుడు వన్యప్రాణులను, అడవులను రక్షించడాన్ని ప్రాథమిక విధిగా భావించాలని పిలుపునిచ్చారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ జి. సుధాకర్ మాట్లాడుతూ అడవుల విస్తీర్ణం తగ్గడం వల్ల ఎదురవుతున్న పర్యావరణ సమస్యలను వివరించారు. జీవవైవిధ్యాన్ని కాపాడేందుకు విద్యార్థులు తమ వంతు పాత్ర పోషించాలని కోరారు.వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు "అడవులు – వన్యప్రాణుల సంరక్షణ" అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో స్టూడెంట్ కౌన్సెలర్ బండి ప్రసాద్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు రామకృష్ణ సర్కార్, సి. రేవతి, ఎండి. ముజిబుద్దీన్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు కే. రమేష్, పి. వసంతలక్ష్మి, జి. శ్రావణ్ కుమార్, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కండక్టర్ పై వాగ్వివాదం చేసిన యువకులు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, దుర్గి మండలం, అక్టోబర్ 3;**

పట్లవీడు, యర్రబాలెం నుండి ముటుకూరు మీదుగా దుర్గి మోడల్ స్కూల్ కి వెళ్తున్న ఆర్టీసీ బస్సులో మూటుకూరు పెట్రోల్ బంక్ వద్ద ఎక్కిన యువకులు డ్యూటీ లో ఉన్న కండక్టర్ పై వాగ్వివాదానికి దిగడంతో కండక్టర్ మేడమ్ బస్ ని డైరెక్ట్ గా దుర్గి పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్ళి కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. పోలీస్ వారు మొదటి తప్పుగా మందలించి పంపించారు. ఆ యువకులు దుర్గి లోని జూనియర్ కళాశాల స్టూడెంట్స్ గా తెలుస్తోంది.

# గుడివాడ పురపాలక సంఘంలో 6 గ్రామ పంచాయతీల విలీన ప్రక్రియకు తొలి అడుగు...ఆర్డీఓ కార్యాలయంలో కీలక సమావేశం

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.03.**

ఆర్డీఓ బాలసుబ్రమణ్యం, మున్సిపల్ కమిషనర్ మనోహర్, ఎమ్మెల్యే రాము ఆధ్వర్యంలో విలీనంపై సమావేశం...లింగవరం,వలివర్తిపాడు,మల్లయ్యపాలెం, బొమ్ములూరు,బిళ్లపాడు,భూషణగుళ్ల గ్రామాల విలీనంపై విస్తృత చర్చవిలీన ప్రక్రియపై న్యాయపరమైన అడ్డంకులు తొలగిపోయాయి...ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ప్రక్రియ ముందుకు:ఆర్డీఓప్రతి పంచాయతీ రికార్డులు, ఆస్తులు, ఉద్యోగులు, బకాయిలు, పెండింగ్ బిల్లులపై పూర్తి నివేదిక సిద్ధం చేయాలని ఆర్డీఓ ఆదేశం....విలీన అనంతరం పరిపాలన మొత్తం మున్సిపల్ కమిషనర్ పరిధిలోకి...ఉద్యోగుల విభజన నిబంధనల ప్రకారం:ఆర్డీఓఉద్యోగులు,సిబ్బంది పూర్తి వివరాలు,ఆస్తుల రికార్డులు సమగ్రంగా సిద్ధం చేయాలి:మున్సిపల్ కమిషనర్విలీన ప్రక్రియ సజావుగా పూర్తయ్యేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలి:ఎమ్మెల్యే రాముపెండింగ్ అభివృద్ధి పనులను ఒూ, దీ, జ ప్రాధాన్యతలుగా విభజించి నివేదిక సిద్ధం చేయాలి:ఎమ్మెల్యేతాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్యానికి ప్రాధాన్యత...విలీన గ్రామాలకు కూడా పట్టణ స్థాయి అభివృద్ధివిలీనం కేవలం పరిపాలనా మార్పు కాదు.. ప్రజలకు మెరుగైన సేవలు, మెరుగైన వసతులు అందించడమే లక్ష్యం:ఎమ్మెల్యే రాముగుడివాడ పురపాలక సంఘంలో ఆరు గ్రామపంచాయతీల విలీన ప్రక్రియకు తొలి అడుగు పడింది. విలీన ప్రక్రియను సజావుగా పూర్తి చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గుడివాడ ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ జీ. బాలసుబ్రమణ్యం, మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది.సమావేశంలో గుడివాడ, పెదపారుపూడి మండల పరిషత్ అధికారులు, లింగవరం, వలివర్తిపాడు, మల్లయ్యపాలెం, బొమ్ములూరు, బిళ్లపాడు, భూషణగుళ్ల గ్రామాలకు చెందిన పంచాయతీ అధికారులు పాల్గొన్నారు. ఆరు గ్రామపంచాయతీలను గుడివాడ పురపాలక సంఘంలో విలీనం చేసే ప్రక్రియలో చేపట్టాల్సిన చర్యలు, రికార్డుల తయారీ, ఉద్యోగుల వివరాలు, మౌలిక వసతులు, పెండింగ్ అభివృద్ధి పనులపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు.విలీన ప్రక్రియకు సంబంధించి గతంలో ఉన్న న్యాయపరమైన అంశాలు తొలగిపోవడంతో, గతంలో జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం సంబంధిత అధికారులు ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని ఆర్డీఓ బాలసుబ్రమణ్యం సూచించారు. ప్రతి గ్రామపంచాయతీకి సంబంధించిన రికార్డులు, ఆస్తులు, ఉద్యోగులు, బకాయిలు, పెండింగ్ బిల్లులు, అభివృద్ధి పనుల వివరాలను పూర్తిస్థాయిలో నమోదు చేసి, ఎటువంటి లోటుపాట్లు లేకుండా రికార్డులు సిద్ధం చేయాలని ఆదేశించారు.పంచాయతీ యూనిట్ ప్రాతిపదికన



తీర్మానాలు, అవసరమైన పరిపాలనా ప్రక్రియ పూర్తి చేసి, సంబంధిత రెవెన్యూ గ్రామాలను పురపాలక సంఘంలో విలీనం చేసే ప్రక్రియ కొనసాగుతుందని ఆర్డీఓ బాలసుబ్రమణ్యం వివరించారు.విలీనం అనంతరం పరిపాలనా వ్యవస్థ మున్సిపల్ కమిషనర్ పరిధిలోకి వస్తుందని తెలిపారు. ఉద్యోగుల విభజన, హోదాలు తదితర అంశాలపై పెద్దగా ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ప్రస్తుతం ఆయా గ్రామపంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, సిబ్బంది పూర్తి వివరాలను రికార్డు రూపంలో సిద్ధం చేసి అప్పగించాలని మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్ సూచించారు. భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఆస్తులు, రికార్డులు, మౌలిక వసతులు, పెండింగ్ పనులు, బిల్లులు తదితర వివరాలను సమగ్రంగా నమోదు చేయాలని చెప్పారు.ఉద్యోగుల బకాయిలు, పెండింగ్ బిల్లులు, ఇతర ఆర్థిక అంశాలకు సంబంధించిన రికార్డులను కూడా పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలని, అవసరమైన వివరాలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఆర్డీఓ తెలిపారు. ఉద్యోగుల విషయంలో అపోహలకు తావులేకుండా నిబంధనల ప్రకారం ప్రక్రియ కొనసాగుతుందని స్పష్టం చేశారు.రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో జరిగిన విభజనల సమయంలో ఉద్యోగులకు కొన్ని పరిపాలనా సమస్యలు వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, ఈ విలీన ప్రక్రియలో ఉద్యోగులకు ఇబ్బందులు తలెత్తకుండా, అదే సమయంలో ప్రజలకు అందుతున్న రోజువారీ పౌర సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ... ఆరు గ్రామపంచాయతీల విలీన ప్రక్రియ ఎలాంటి సమస్యలు లేకుండా సజావుగా పూర్తయ్యేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. విలీన ప్రక్రియలో భాగంగా అవసరమైన రికార్డులు, ఉద్యోగుల వివరాలు, మౌలిక వసతుల సమాచారం, పెండింగ్ అభివృద్ధి పనుల వివరాలను ప్రాధాన్యత క్రమంలో సిద్ధం చేయాలని సూచించారు.ప్రతి గ్రామానికి సంబంధించిన పెండింగ్ అభివృద్ధి పనులపై పూర్తి జాబితాను తయారు చేసి, ఏ, బీ, సీ ప్రాధాన్యతలుగా విభజించి అంచనాలతో కూడిన సమగ్ర నివేదికను సిద్ధం చేయాలని ఎమ్మెల్యే రాము అధికారులకు సూచించారు. తద్వారా అవసరమైన నిధులను ప్రభుత్వం నుంచి తీసుకొచ్చి దశలవారీగా అభివృద్ధి పనులు చేపట్టేందుకు అవకాశం



ఉంటుందని తెలిపారు.విలీన గ్రామాల్లో ప్రస్తుతం ఉన్న త్రాగునీరు, రోడ్లు, డ్రెయినేజీ, పారిశుద్ధ్యం, వీధి మౌలిక వసతులు వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే సూచించారు. త్వరలో మరిన్ని నిధులు అందుబాటులోకి రానున్న నేపథ్యంలో, విలీన గ్రామాల అవసరాలను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టేలా ప్రణాళిక రూపొందించాలని చెప్పారు.గుడివాడ పట్టణంలో అభివృద్ధికి ఏ విధంగా ప్రాధాన్యత ఇస్తున్నామో, విలీనమయ్యే గ్రామాల అభివృద్ధికి కూడా అదే స్థాయిలో ప్రాధాన్యత ఇస్తామని ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు. విలీనంతో గ్రామాల ప్రజలకు అందుతున్న పౌర సేవలు మరింత సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రతి గ్రామంలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, ఇప్పటికే మంజూరైన పనులు, ప్రారంభం కాని పనులు, పూర్తి కావాల్సిన పనులు తదితర వివరాలతో గ్రామాల వారీగా కంప్లీట్ లిస్ట్ రూపొందించాలని ఎమ్మెల్యే సూచించారు. అభివృద్ధి అవసరాలకు అనుగుణంగా సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేస్తే, వాటికి అవసరమైన నిధులను తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని తెలిపారు.మౌలిక వసతుల వివరాలను కూడా సమగ్రంగా రూపొందించి మున్సిపల్ యంత్రాంగానికి అందించాలని, విలీన ప్రక్రియ పూర్తయిన తర్వాత ఆయా ప్రాంతాల్లో ప్రజలకు ఎదురయ్యే సమస్యలను గుర్తించి పరిష్కరించేలా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని ఎమ్మెల్యే రాము సూచించారు.విలీన ప్రక్రియ కేవలం పరిపాలనా మార్పుగా కాకుండా, ఆయా గ్రామాల ప్రజలకు మెరుగైన పౌర సేవలు, మెరుగైన మౌలిక వసతులు, వేగవంతమైన అభివృద్ధి అందించే విధంగా ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఎక్కడా సమస్యలు తలెత్తకుండా అధికారులు, పంచాయతీ సిబ్బంది, మున్సిపల్ యంత్రాంగం పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అవసరమైన రికార్డులన్నింటినీ సమగ్రంగా సిద్ధం చేసి ప్రక్రియను నిర్ణీత విధానంలో పూర్తి చేయాలని ఎమ్మెల్యే రాము కోరారు.ఆరు గ్రామపంచాయతీలను గుడివాడ పురపాలక సంఘంలో విలీనం చేసే ప్రక్రియలో ప్రతి దశను పారదర్శకంగా, సమన్వయంతో పూర్తి చేసి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటమే ప్రధాన లక్ష్యమని సమావేశంలో స్పష్టం చేశారు.సమావేశంలో గుడివాడ, పెదపారుపూడి మండలాల తాసిల్దార్లు ప్రసాద్, శ్రీను నాయక్, ఎండిఓ లు శ్రీనివాస్, మల్లీశ్వరి, గుడివాడ జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్,మున్సిపల్, పంచాయతీరాజ్, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బీసీలకు న్యాయం చేయడానికి ప్రభుత్వం కృషి

- హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తాం
- 34 శాతం రిజర్వేషన్ల అమలుకు కట్టుబడిన ప్రభుత్వం
- బీసీల సంక్షేమానికి భారీ బడ్జెట్ కేటాయింపులు
- తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ వెల్లడి

**నరసాపురం అక్టోబర్ 03 జనసముద్రం ప్రతినిధి**



స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలనే లక్షాయనికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. శనివారం తణుకులో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ విషయంలో హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టును ఆశ్రయించి న్యాయం జరిగేలా ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం, రాజ్యాధికారంలో తగిన వాటా కల్పించేందుకు ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో బీసీలకు స్థానిక సంస్థల్లో అమలవుతున్న రిజర్వేషన్లు తగ్గించడంతో వారికి అన్యాయం జరిగిందని ఆయన ఆరోపించారు. ఈ పరిస్థితిని సరిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం జీవో నంబర్లు 105, 106 విడుదల చేసి, రిజర్వేషన్లను 24 శాతం నుంచి 34 శాతానికి పెంచే ప్రయత్నం చేసిందన్నారు. అయితే, ఈ జీవోలను హైకోర్టు కొట్టివేసిన నేపథ్యంలో తదుపరి న్యాయపరమైన చర్యలు చేపడతామని వెల్లడించారు.

## బీసీల రిజర్వేషన్లపై రాజకీయ విమర్శలు

గతంలో స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు పెంచిన ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. 1994లో స్థానిక సంస్థల్లో బీసీలకు 20 శాతం రిజర్వేషన్లు అమలు చేసినట్లు, 2014--2019 మధ్య వాటిని 34 శాతానికి పెంచినట్లు వివరించారు. అనంతరం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించిందని ఆరోపించారు. దీనివల్ల సుమారు 16 వేల మంది బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం దక్కకుండా పోయిందని విమర్శించారు. బీసీలకు రాజకీయంగా అవకాశాలు కల్పించడంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ప్రాధాన్యత ఇస్తోందని, దివంగత నందమూరి తారక రామారావు హయాం నుంచి బీసీలకు రాజకీయ పదవుల్లో ప్రాతినిధ్యం కల్పించే ప్రయత్నాలు జరిగాయని ఆయన తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఐదేళ్ల పాలనలో బీసీ కార్పొరేషన్లకు తగిన నిధులు, వసతులు కల్పించలేదని ఆయన ఆరోపించారు. బీసీలకు కేటాయించిన బడ్జెట్ నిధులను ఇతర అవసరాలకు మళ్లించారని విమర్శించారు. సుమారు రూ.75 వేల కోట్ల బీసీ నిధుల కేటాయింపులకు సంబంధించి నిధుల వినియోగంపై ప్రశ్నలు లేవనెత్తారు. ఎన్టీఆర్ విదేశీ విద్యా పథకాన్ని రద్దు చేయడం వల్ల కూడా బీసీ విద్యార్థులకు నష్టం జరిగిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో బీసీలపై దాడులు, హత్యలు చోటుచేసుకున్నాయని ఆరోపిస్తూ, 76 మంది బీసీలు హత్యకు గురయ్యారని, సుమారు 2,500 మందిపై దాడులు జరిగాయని ఆయన ప్రసంగంలో ప్రస్తావించారు. టీడీపీ కార్యకర్త చంద్రయ్య హత్య, బీసీ యువకుడు అమర్నాథ్ గౌడ్ హత్య ఘటనలను కూడా ప్రస్తావిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేశారు.

## బీసీ సంక్షేమ పథకాల అమలుకు ప్రాధాన్యం

ప్రస్తుత కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో, మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని ఆయన తెలిపారు. బడ్జెట్‌లో బీసీలకు కేటాయింపులు చేస్తూ, వారికి సంబంధించిన సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. బీసీలకు విద్య, ఉపాధి, సంక్షేమం, రాజకీయ ప్రాతినిధ్యం వంటి రంగాల్లో అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్ల అమలుకు న్యాయపరమైన మార్గాలను అన్వేషిస్తామని, బీసీలకు న్యాయం జరిగేలా కూటమి ప్రభుత్వం తన ప్రయత్నాలను కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు. బీసీలకు రాజకీయంగా తగిన ప్రాతినిధ్యం కల్పించే అంశంపై అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య రాజకీయ విమర్శలు కొనసాగుతున్న నేపథ్యంలో, రిజర్వేషన్ల అమలుకు సంబంధించిన తదుపరి న్యాయపరమైన పరిణామాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## బీసీల సంక్షేమానికి భారీ బడ్జెట్ కేటాయింపులు

కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండు బడ్జెట్లలో బీసీల సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేసినట్లు ఆయన తెలిపారు. తొలి బడ్జెట్‌లో సుమారు రూ.45 వేల కోట్లు, 2026--27 బడ్జెట్‌లో సుమారు రూ.51 వేల కోట్లు బీసీల సంక్షేమం, అభివృద్ధికి కేటాయించినట్లు పేర్కొన్నారు. కేటాయించిన నిధులను ప్రణాళికాబద్ధంగా వినియోగిస్తూ బీసీ వర్గాలకు ప్రయోజనం చేకూర్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. బీసీ విద్యార్థులకు విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించే అవకాశాలు కల్పించేందుకు ఎన్టీఆర్ విదేశీ విద్యా పథకాన్ని పునరుద్ధరించినట్లు ఆయన తెలిపారు. కులవృత్తులపై ఆధారపడి జీవిస్తున్న బీసీల ఆర్థికాభివృద్ధి కోసం ఆదరణ పథకాన్ని తిరిగి అమలు చేస్తూ, బడ్జెట్‌లో రూ.1,000 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. ఈ పథకం ద్వారా సంప్రదాయ వృత్తిదారులకు అవసరమైన సహాయం అందించి, వారి వృత్తుల అభివృద్ధికి తోడ్పడేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. బీసీలకు 34 శాతం స్థానిక సంస్థల రిజర్వేషన్ల అమలుకు న్యాయపరమైన మార్గాలను అన్వేషిస్తూ, వారి హక్కులు, సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ సిటీ లోని టాబ్లెట్స్ ఇండియా లిమిటెడ్ లో బాయిలర్ విస్ఫోటనం

- ఐదుగురు మృతి - పలువురికి గాయాలు
- ఒక్కో కుటుంబానికి 50 లక్షల నష్టపరిహారం
- కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్

**నెల్లూరు, అక్టోబర్ 3, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

సూళ్లూరుపేట రెవెన్యూ డివిజన్ పరిధిలోని శ్రీసిటీసెజ్ పారిశ్రామిక వాడలో 'టాబ్లెట్స్ ఇండియా లిమిటెడ్' ( టిల్) పరిశ్రమలో శనివారం ఉదయం సుమారు 8:30 గంటల ప్రాంతంలో ఆకస్మిక పేలుడు సంభవించడంతో దురదృష్టవశాత్తు 5 మంది మరణించారని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు.

శ్రీ సిటీ పరిధిలో గల విదేశీ ఎగుమతులు చేపట్టే ఔషధాల తయారీ పరిశ్రమలోని 2 టన్నుల సామర్థ్యం గల బాయిలర్ ఆకస్మికంగా పేలిపోవడంతో ఐదుగురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారన్నారు. ?పేలుడు ధాటికి బాయిలర్ వద్ద పనిచేస్తున్న ముగ్గురు అక్కడికక్కడే మరణించగా, ఎగసిపడిన శిథిలాలు తగలడంతో మరో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ?మృతుల్లో ఒక బాయిలర్ ఆపరేటర్, ఇద్దరు ఈటీపీ సిబ్బందితో పాటు మరో ఇద్దరు కార్మికులు ఉన్నారన్నారు. ?మరణించిన వారిలో ఒకరు కోల్‌కతా, ఇద్దరు తమిళనాడు, మరో ఇద్దరు స్థానికంగా చెర్వి, తడ



ప్రాంతాలకు చెందినవారన్నారు. ?ప్రమాదంలో మరెవరికీ గాయాలు కాలేదన్నారు. ?ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు వెంటనే స్పందించి, బాధితులను అన్ని విధాలా ఆదుకోవాలని, సహాయ చర్యలు వేగవంతం చేయాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారన్నారు. ?సమాచారం అందుకున్న వెంటనే జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడుతో కలసి ఇతర అధికారులు ఉదయం 10:00 - 10:30 గంటల మధ్యలోనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారన్నారు. ?మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తయిందని, దహన సంస్కారాల కోసం శ్రీసిటీ యజమాన్యం తగిన ఏర్పాట్లు చేస్తోందని అధికారులు తెలిపారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.50 లక్షల చొప్పున పరిహారం రాబోయే 2 రోజుల్లో అందజేయడం జరుగుతుందన్నారు. మృతుల పిల్లల ఉన్నత చదువులతో సహా అన్ని విద్యా ఖర్చులను శ్రీసిటీ యాజమాన్యమే భరిస్తుందన్నారు. అర్హులైన కుటుంబ సభ్యులకు శ్రీసిటీ లేదా పరిసర పరిశ్రమల్లో తక్షణమే




ఉద్యోగావకాశం కల్పిస్తారన్నారు. ?బాధ్యులపై ప్రిలిమినరీ కేస్ నమోదు చేయడంతో పాటు బాయిలర్, ఫ్యాక్టరీస్, ఇండస్ట్రీస్ మరియు పోలీస్ శాఖల ఉన్నతాధికారులతో కూడిన ప్రత్యేక విచారణ బృందాన్ని ఏర్పాటు చేశారు. సాంకేతిక విచారణ అనంతరం నిర్లక్ష్యానికి కారణమైన వారిపై తగిన కఠిన చర్యలు తీసుకుంటారన్నారు. ?విధుల్లో నిర్లక్ష్యం వహించిన తిరుపతి బాయిలర్ ఇన్స్పెక్టర్‌ను తక్షణమే సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. గత 18 ఏళ్లలో శ్రీసిటీలో ఇటువంటి ప్రమాదం జరగడం ఇదే తొలిసారను, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండటానికి శ్రీసిటీలోని అన్ని పరిశ్రమల్లో వెంటనే థర్డ్ పార్టీ సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారన్నారు.

ఈ సమావేశంలో సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం, సూళ్లూరుపేట ఆర్డిఓ దేవేందర్ రెడ్డి, శ్రీ సిటీ ఎండి రవి అన్నా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# ప్రైవేట్ మెడికల్ ల్యాబ్ ఓనర్స్ అసోసియేషన్‌కు నూతన మీటింగ్ హాల్

**కూటమి ప్రభుత్వం ఆరోగ్య రంగానికి మరింత ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు.**

**తణుకు అక్టోబర్ 03 జనసముద్రం ప్రతినిధి**



తణుకు ప్రైవేట్ మెడికల్ ల్యాబ్ ఓనర్స్ అసోసియేషన్ నూతన మీటింగ్ హాల్‌ను తణుకు శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ప్రారంభించారు. అనంతరం అదే హాల్‌లో జరిగిన సమావేశంలో పాల్గొని, అసోసియేషన్ సభ్యులకు రానున్న రోజుల్లో మరింత మెరుగైన సేవలు అందించేందుకు దిశానిర్దేశం చేశారు. గతంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుని మీటింగ్ స్పేస్‌ను అందుబాటులోకి తీసుకురావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం కూటమి నాయకులు అసోసియేషన్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# గోదావరి పుష్కరాలకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి,

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (రెవెన్యూ, దేవాదాయ) శైలజ రామయ్యర్,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 3, 2026:**

రాష్ట్రంలో గోదావరి పుష్కరాలకు అవసరమైన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (రెవెన్యూ, దేవాదాయ) శైలజ రామయ్యర్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి అధికారులతో కలిసి జూమ్ మీటింగ్ ద్వారా గోదావరి నది తీరం గల జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో గోదావరి పుష్కర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో గోదావరి నది తీరంలో జరగనున్న పుష్కరాల సంబంధిత ఏర్పాట్లపై అధికారులు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. పుష్కర స్నానానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పారిశుద్ధ్యం, త్రాగునీరు, వైద్య శిబిరాల ఏర్పాటు, గజ ఈతగాళ్ల ఏర్పాటు, బందోబస్తు ఇతర పూర్తి స్థాయి సదుపాయాలు కల్పించే దిశగా చర్యలు



చేపట్టాలని తెలిపారు.

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య మాట్లాడుతూ జిల్లాలో గోదావరి పుష్కరాలు ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా జరిపేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని మంచిర్యాల, గూడెం, లక్సెట్టిపేట, వేలాల, చెన్నూర్ ప్రాంతాలలో పుష్కర ఘాట్ల ఏర్పాటు పనులపై పర్యవేక్షించడంతో పాటు రహదారులు, వాహనాలు నిలిపేందుకు పార్కింగ్ స్థలం, ఇతర ఏర్పాట్లను



పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. పుష్కర స్నానం కోసం సమీప జిల్లాల నుండి కాకుండా అనేక ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు హాజరు అయ్యే అవకాశం ఉందని, ఇందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సల్మాన్ 'మాతృభూమి' సెన్సార్‌కు లైన్ క్లియర్..!



బాలీవుడ్ అగ్రకథానాయకుడు సల్మాన్ ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తోన్న చిత్రం 'మాతృభూమి'. ప్రకటించిన నాటి నుంచే వార్తల్లో నిలిచిన ఈ సినిమా సెన్సార్‌కు ఇప్పుడు లైన్ క్లియర్ అయినట్లు తెలుస్తోంది. ఈ చిత్రానికి తాజాగా కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ నుంచి 'నో అబ్జెక్షన్ సర్టిఫికెట్' వచ్చినట్లు సమాచారం. అయితే, సినిమా విడుదలకు సెన్సార్ బోర్డు నుంచి అనుమతి పొందాల్సి ఉంది. భారత రక్షణ మంత్రిత్వశాఖ సూచనల మేరకు దర్శకుడు అపూర్వ లఖియా ఈ ప్రాజెక్టులో భారీస్థాయిలో మార్పులు చేసినట్లు గతంలో వార్తలు వచ్చాయి. అందులో భాగంగానే దాదాపు 40శాతం సినిమాను రీషూట్ చేశారట. సినిమా కథలో కొన్ని కల్పిత అంశాలను, బ్యాగ్రౌండ్ స్టోరీని అదనంగా జోడించి కొత్త వెర్షన్‌ను సిద్ధం చేశారు. ఈ మార్పులను పరిగణనలోకి తీసుకున్న కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ సినిమాకు ఎన్‌ఓసీ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇప్పుడిక సెన్సార్ బోర్డ్ నుంచి సర్టిఫికెట్ పొంది.. త్వరలోనే దీన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తోంది.భారత్-చైనా మధ్య 2020లో జరిగిన గల్వాన్ ఘర్షణల ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించిన సంగతి తెలిసిందే. తొలుత దీనికి 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్' అని టైటిల్ ఖరారు చేశారు. ఆ తర్వాత దాన్ని 'మాతృభూమి'గా మారుస్తున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. నవంబర్ 13న ఈ సినిమాను విడుదల చేయాలని చిత్రబృందం భావిస్తోంది.

# ఆ నీచులను వదిలిపెట్టను: ఎన్టీఆర్ స్ట్రాంగ్ వార్నింగ్



సామాజిక మాధ్యమాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతను ఉపయోగించి అసభ్యకర రీతిలో వీడియోలను క్రియేట్ చేయడంపై అగ్రకథానాయకుడు ఎన్టీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవర సినిమాలోని 'చుట్టమల్లే' పాట వీడియోను ఏఐతో మార్ఫింగ్ చేయడంపై ఆయన మండిపడ్డారు. మహిళలను పూజించే దేశంలో వారి గౌరవాన్ని దిగజార్చారంటూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. వారిని వదిలిపెట్టబోనని, బాధ్యులపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు."ఇది అత్యంత అసహ్యకరమైన చర్య. మహిళలను తల్లులుగా, దేవతలుగా పూజించే నేల మనది. 'మాతృదేవోభవ' అనే నినాదం మన సంస్కృతిలో భాగమైన చోట.. కొందరు వ్యక్తులు అత్యంత దిగజారి ప్రవర్తిస్తున్నారు. ఒక మహిళను అవమానించేలా ఏఐ సాంకేతికతను దుర్వినియోగం చేస్తూ ఇలాంటి నీచమైన కంటెంట్‌ను సృష్టించడం సిగ్గుచేటు. 'చుట్టమల్లే' పాట మార్ఫింగ్ వీడియో వెనుక ఉన్న నీచులు ఎవరినీ వదిలిపెట్టను" అని ఎన్టీఆర్ హెచ్చరించారు. ఇక ఇలాంటి అసభ్యరమైన కంటెంట్‌ను ఎవరూ చూడొద్దని ఎన్టీఆర్ విజ్ఞప్తి చేశారు. "ఈరోజు వేరొక మహిళకు ఇలాంటి అవమానం జరిగింది. రేపు మీ ఇంట్లో మీ తల్లి, భార్య, కుమార్తెకూ ఇదే పరిస్థితి ఎదురవ్వొచ్చు. ఏఐ దుర్వినియోగాన్ని అరికట్టడానికి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడానికి కేంద్రంతో పాటు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే కఠినమైన నిబంధనలు తీసుకురావాలని కోరుతున్నాను" అని ఎన్టీఆర్ పేర్కొన్నారు.ఏఐ మార్ఫింగ్ ఫొటోలు, వీడియోలు సెలబ్రిటీల పాలిట నరకంగా మారాయి. ఇటీవల 'అర్జున్ రెడ్డి' హీరోయిన్ శాలిని పాండే కూడా దీని బారిన పడ్డారు. ఆమెపై అసభ్యకర రీతిలో వీడియోలను రూపొందించగా అవి వైరల్ అయ్యాయి. దీనిపై ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. టెక్నాలజీని ఇలా ఉపయోగించడం సరికాదంటూ మండిపడ్డారు. ఆ వీడియో కనిపిస్తే ఎవరూ షేర్, డౌన్‌లోడ్ చేయొద్దని.. వెంటనే రిపోర్ట్ చేయాలని విజ్ఞప్తి చేశారు. గతంలో రష్మిక, కత్రినా కైఫ్, మృణాల్ ఠాకూర్, కీర్తి సురేశ్‌కు సంబంధించిన డీప్‌ఫేక్ వీడియోలు కూడా వైరలైన సంగతి తెలిసిందే.

# 'దృశ్యం: ది కన్‌క్లూజన్'.. బాక్సాఫీస్ వద్ద తొలిరోజే రికార్డు వసూళ్లు




అజయ్ దేవగణ్ ప్రధాన పాత్ర పోషించిన క్రైమ్ థ్రిల్లర్ 'దృశ్యం: ది కన్‌క్లూజన్'. 'దృశ్యం' సిరీస్‌లో ఇది చివరి భాగం. అక్టోబరు 2న విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద రికార్డు సృష్టించింది. తొలిరోజే రికార్డు వసూళ్లు రాబట్టి అజయ్ కెరీర్‌లోనే అతిపెద్ద ఓపెనర్‌గా నిలిచింది.ట్రేడ్ వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ చిత్రం తొలిరోజే ప్రపంచవ్యాప్తంగా రూ.95.10 కోట్ల (గ్రాస్) వసూళ్లను సాధించింది. భారతదేశంలో రూ.66.75 కోట్ల నెట్ (గ్రాస్ రూ.80.10 కోట్లు) రాబట్టింది. విదేశాల నుంచి మరో రూ.15 కోట్ల గ్రాస్ కలెక్షన్లు వచ్చాయి. అజయ్ దేవగణ్ సినీ కెరీర్‌లోనే ఇది ఆల్ టైమ్ రికార్డ్ ఓపెనింగ్‌గా నిలిచింది. గతంలో ఆయన నటించిన 'సింగం ఎగైన్' మొదటి రోజు సుమారు రూ.43.5 కోట్ల నెట్ వసూళ్లు సాధించింది. ఇప్పుడు ఆ రికార్డును 'దృశ్యం 3' సునాయాసంగా బద్దలు కొట్టింది. ఆయన కెరీర్‌లో అత్యధిక ఓపెనింగ్స్ సాధించిన చిత్రాల్లో 'సింగం రిటర్న్స్' (రూ.32.1 కోట్లు), 'గోల్‌మాల్ ఎగైన్' (రూ.30.15 కోట్లు), 'రైడ్ 2' (రూ.19.25 కోట్లు) వరుసగా తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.ఎవరైనా 'రాకా'లో అవకాశం ఇప్పించండి: నటి 2015లో వచ్చిన తొలి భాగం 'దృశ్యం' మొదటి రోజు కేవలం రూ.5.85 కోట్లు మాత్రమే వసూలు చేసింది. ఆ సినిమా ఫుల్ రన్‌లో ప్రపంచవ్యాప్తంగా రూ.110 కోట్లు సాధించింది. 2022లో వచ్చిన 'దృశ్యం 2' తొలి రోజు రూ.15.38 కోట్లు రాబట్టి, ముగింపు సమయానికి రూ.342 కోట్ల గ్రాస్ రాబట్టింది. బాలీవుడ్ చరిత్రలోనే తొలి రోజు అత్యధిక వసూళ్లు రాబట్టిన చిత్రాల జాబితాలో 'దృశ్యం 3' మూడో స్థానాన్ని కైవసం చేసుకుంది. మొదటి స్థానంలో 'ధురంధర్: ది రివెంజ్' (రూ.75 కోట్ల నెట్), రెండో స్థానంలో 'జవాన్' (రూ.65.50 కోట్ల నెట్) నిలిచాయి. ఈ ఏడాది 'ధురంధర్: ది రివెంజ్', 'హనుమాన్ అంశ్' చిత్రాల తర్వాత మొదటి రోజే బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన మూడో సినిమాగా 'దృశ్యం 3' ఘనత సాధించింది.

# ఈ ప్రయాణాన్ని మరెవరితోనూ ఊహించుకోలేను!

సినిమాతో పాటు అందులో కలిసి పనిచేసే వ్యక్తులు కూడా ముఖ్యమేనని అంటున్నారు కథానాయిక మాళవిక మోహనన్. దక్షిణాదితో పాటు బాలీవుడ్‌లోనూ కొత్తదనం నిండిన కథల్ని ఎంచుకుంటూ ప్రేక్షకుల్ని అలరించే ప్రయత్నం చేస్తున్నారీమె. ఈ మధ్యే 'సర్దార్ 2'తో ప్రేక్షకుల ముందుకొచ్చిన ఆమె ఇప్పుడు విజయ్ సేతుపతితో కలిసి 'పాకెట్ నోవెల్'తో తెరపై మెరవడానికి సన్నద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఈ చిత్ర ప్రయాణం గురించి ఇన్‌స్టా వేదికగా పంచుకుంటూ ఓ పోస్ట్ పెట్టారు మాళవిక."కొన్ని సినిమాలు తీస్తున్నప్పుడు అవే ఒక చిన్న ప్రపంచంగా మారిపోతాయి. అలాంటిదే ఈ 'పాకెట్ నోవెల్'. ఇందులో భాగమైనందుకు అదృష్టంగా భావిస్తున్నా. ఈ ప్రయాణంలో నేను నేర్చుకున్న ముఖ్య విషయం.. కేవలం సినిమాలో నటించడం మాత్రమే కాదు.. ఎవరితో కలిసి ఆ చిత్రం చేస్తున్నామన్న దానికి చాలా ప్రాధాన్యత ఉంటుంది. ఒక బృందంతో కలిసి నెలల తరబడి గడుపుతాం. రోజూ ఎన్నో గంటలు కలిసి పనిచేస్తూ.. ఒకరినొకరు అర్థం చేసుకుంటూ.. మంచి చెడు సమయాలను పంచుకుంటుంటాం. మీకు తెలియకుండానే వారు మరో కుటుంబంలా మారిపోతారు. ఇందులో అద్భుతమైన నటుడు విజయ్ సేతుపతితో కలిసి నటించడం ఓ గొప్ప అనుభవం. మీతో తప్పా ఈ ప్రయాణాన్ని మరెవరితోనూ ఊహించుకోలేన"ని ఆ పోస్ట్‌లో రాసుకొచ్చారు.



# కెప్టెన్ స్మిత్ హనుమాన్ చాలీసా పఠనం.. నా మనసు చలించింది: చిరంజీవి



ఇటీవల జరిగిన షైదుబాయ్ ఘటనపై అగ్రకథానాయకుడు చిరంజీవి స్పందించారు. తన ప్రాణాలను పణంగా పెట్టి ప్రయాణికుల ప్రాణాలు కాపాడిన భారత కెప్టెన్ స్మిత్ మచ్చర్‌పై ప్రశంసలు కురిపించారు. ఆ విపత్కర పరిస్థితుల్లో ఆయన హనుమాన్ చాలీసా పఠించారని తెలిసి తన మనసు చలించిపోయిందని చిరంజీవి అన్నారు."తన ప్రాణాలు ప్రమాదంలో ఉన్నా.. తోటి వారి ప్రాణాలను కాపాడాలనే సంకల్పంతో అసమాన ధైర్యం ప్రదర్శించిన స్మిత్ మచ్చర్‌కు నా హృదయపూర్వక అభినందనలు. దాడికి గురై, తీవ్రంగా గాయపడిన స్థితిలోనూ సమయస్ఫూర్తితో స్పందించి, ఒక్కడై పోరాడిన ఆయన సాహసం ప్రతి భారతీయుడికీ గర్వకారణం. ఆ క్లిష్ట సమయంలో హనుమాన్ చాలీసా పఠిస్తూ మనోధైర్యాన్ని కూడగట్టుకున్నారని తెలిసి నా మనసు చలించింది. ఆ ఆంజనేయస్వామి అనుగ్రహం స్మిత్‌పై ఎప్పుడూ ఉండాలని, ఆయన త్వరగా పూర్తిగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను" అని చిరంజీవి తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.

# ఎవరైనా 'రాకా'లో అవకాశం ఇప్పించండి: నటి



ప్రేక్షకులు అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్న భారతీయ సినిమాల్లో 'రాకా' ఒకటి. అట్లీ దర్శకత్వంలో అల్లు అర్జున్ హీరోగా రానున్న ఈ సినిమాలో నటి ఐశ్వర్య లక్ష్మి భాగమైనట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఇందులో ఆమె కీలకమైన నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కన్పించనున్నారని ప్రచారం జరిగింది. తాజాగా దీనిపై ఐశ్వర్య లక్ష్మి స్పందించారు. అవి కేవలం రూమర్స్ మాత్రమేనని, వాటిని చూసి తాను కూడా నవ్వుకున్నట్లు తెలిపారు. తనకు ఎవరైనా 'రాకా'లో అవకాశం ఇప్పించాలని సరదాగా కోరారు. దీంతో ఈ ప్రచారానికి చెక్ పడింది.హనుమాన్ చాలీసా చదివి ధైర్యం తెచ్చుకున్నా.. 'రాకా'లో నలుగురు హీరోయిన్స్ ఉంటారని ఎప్పటి నుంచో వార్తలు వస్తున్నాయి. ఇందులో భాగంగా పలువురు కథానాయికల పేర్లు వినిపించాయి. ప్రస్తుతానికి అల్లు అర్జున్‌కు జోడీగా దీపికా పదుకొణె నటించనున్నారు. ఆమెతో పాటు మలయాళ నటి ఫెమినా జార్జ్ కూడా కీలక పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటివరకు వీరిద్దరి పేర్లే అధికారికంగా వెల్లడయ్యాయి. జాన్వీ కపూర్, రష్మిక పేర్లు కూడా ఇటీవల తెరపైకి వచ్చినా.. దీనిపై టీమ్ ఇంకా స్పందించలేదు.

## ద్వారకాతిరుమలలో మూడు రోజులపాటు వరుణ యాగం – ఈవో త్రినాధరావు



ద్వారకాతిరుమల శ్రీవారి దేవస్థానం
ఈవో వి త్రినాధరావు

జనసముద్రం న్యూస్/ ఏలూరు జిల్లా/అక్టోబర్ 3/ ద్వారకాతిరుమల

ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఉపాలయమైన మల్లేశ్వరస్వామి ఆలయంలో మూడు రోజుల పాటు వరుణ యాగం నిర్వహించనున్నట్లు ఈవో త్రినాధరావు తెలిపారు. లోక కల్యాణార్థం ఈనెల 6 నుంచి 8 వరకు వైదిక క్రతువులు జరుగుతాయన్నారు.6న ఉదయం 6.54 కు గణపతి పూజతో వరుణ జపాలు, 7న ఉదయం 8 గంటలకు మండప పూజలు, సూక్త పారాయణలు, రుద్ర పారాయణలు, 8న ఉదయం 8 గంటలకు మూలవిరాట్ కు సహస్ర ఘటాభిషేకం, 11 గంటలకు వరుణ యాగం, హోమం, సాయంత్రం 4 గంటలకు మహా పూర్ణాహుతి ఉంటుందని పేర్కొన్నారు. భక్తులు పాల్గొనాలని కోరారు.

## ద్వారకాతిరుమలలో నేత్రపర్వంగా శివ పార్వతుల కల్యాణం



జనసముద్రం న్యూస్/ ఏలూరు జిల్లా/అక్టోబర్ 3 /ద్వారకాతిరుమల

పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమలలో క్షేత్ర పాలకుడిగా విరాజిల్లుతున్న శ్రీ భ్రమరాంబా మల్లేశ్వర స్వామి ఆలయంలో శివ కల్యాణ మహోత్సవం శనివారం నేత్రపర్వంగా జరిగింది.ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కల్యాణ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా ఆలయ ముఖ మండపంలో ఏర్పాటు చేసిన వేదికపై గంగా పార్వతి సమేత శివ కల్యాణ మూర్తులను ఉంచి అర్చకులు పుష్పాలతో అలంకరించారు.శుభ ముహూర్తాన వధూవరుల శిరస్సులపై జీలకర్ర బెల్లం ఉంచి మాంగల్య ధారణ, తలంబ్రాలతో మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామి వారి కల్యాణాన్ని వైభవోపేతంగా జరిపించారు.

## అక్టోబర్ 6న ఉస్మానియా యూనివర్సిటీలో ఎంఎస్ఎఫ్ జాతీయ మహాసభ చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి



ఎల్కతుర్తి, అక్టోబర్ 3 (జనసముద్రం)

హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో అక్టోబర్ 6న నిర్వహించనున్న ఎంఎస్ఎఫ్ జాతీయ ప్రతినిధుల మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు.ఎమ్మార్పీఎస్ ఎల్కతుర్తి మండల అధ్యక్షులు అడ్డూరి అనిల్ మాదిగ ఆదేశాల మేరకు శనివారం ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఎంఎస్ఎఫ్ నాయకులు, విద్యార్థులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా అక్టోబర్ 6న చేపట్టనున్న 'చలో హైదరాబాద్' కార్యక్రమానికి సంబంధించిన కార్యాచరణపై చర్చించారు.ఎంఎస్ఎఫ్ ఎల్కతుర్తి మండల అధ్యక్షులు గొల్లమందల చరణ్ మాదిగ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలు, హక్కులు, విద్యారంగానికి సంబంధించిన అంశాలతో పాటు భవిష్యత్ కార్యాచరణపై చర్చించేందుకు జాతీయ ప్రతినిధుల మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మండలంలోని విద్యార్థులు, ఎంఎస్ఎఫ్ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హైదరాబాద్‌కు తరలివెళ్లి మహాసభను విజయవంతం చేయాలని కోరారు.అక్టోబర్ 6న మధ్యాహ్నం 2 గంటలకు ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో జరిగే మహాసభకు ఎల్కతుర్తి మండలం నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు తరలివెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.

## దేవరపల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే వెంకటరాజు



జనసముద్రం న్యూస్ /ఏలూరు జిల్లా/అక్టోబర్ 3 /దేవరపల్లి

దేవరపల్లి మండలంలో గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు శనివారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం వద్ద నూతనంగా నిర్మించిన ఆర్వో వాటర్ ప్లాంట్ భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం స్థానిక ఉన్నత పాఠశాలలో త్రీఎఫ్ ఆయిల్ కంపెనీ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను ప్రారంభించారు.అదే పాఠశాలలో జరుగుతున్న అండర్-14, అండర్-17 జిల్లా స్థాయి ఫుట్ బాల్ ఎంపిక పోటీలను ప్రారంభించి విద్యార్థులను అభినందించారు. క్రీడల వల్ల విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, ప్రతిభ పెరుగుతుందని తెలిపారు.తదుపరి యర్నగూడెం బాలికల ఉన్నత పాఠశాలలో త్రీఎఫ్ ఆయిల్ కంపెనీ సౌజన్యంతో నిర్మించిన ఆర్వో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు.ఈ కార్యక్రమాల్లో కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మాచర్ల ప్రీమియర్ లీగ్: కారంపూడి సూపర్ కింగ్స్ ఘన విజయం







జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 03

మండవ రవి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'మాచర్ల ప్రీమియర్ లీగ్' (ఎంపీఎల్) క్రికెట్ పోటీలు ఉత్సాహంగా సాగుతున్నాయి. టోర్నమెంట్‌లో భాగంగా జరిగిన ఆరో మ్యాచ్‌లో ఓల్డ్ టౌన్ కింగ్స్ జట్టుపై కారంపూడి సూపర్ కింగ్స్ 4 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది.

మ్యాచ్ వివరాలు టాస్ గెలిచిన ఓల్డ్ టౌన్ కింగ్స్ జట్టు మొదట బ్యాటింగ్ ఎంచుకుంది. నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 123 పరుగులు చేసింది. అనంతరం 124 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన కారంపూడి సూపర్ కింగ్స్ జట్టు, కేవలం 16 ఓవర్లలోనే 6 వికెట్లు కోల్పోయి 127 పరుగులు సాధించి విజయాన్ని అందుకుంది.

రాణించిన వెంకటేష్ కారంపూడి సూపర్ కింగ్స్ విజయంలో బ్యాట్స్‌మన్ వెంకటేష్ కీలక పాత్ర పోషించాడు. అతడు కేవలం 14 బంతుల్లోనే 36 పరుగులు సాధించి మ్యాచ్ గెలుపులో ప్రధాన పాత్ర పోషించడంతో 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.

బహుమతి ప్రదానం

విజేత జట్టు ఆటగాడు వెంకటేష్‌కు ప్రముఖులు వెంకటేశ్వర్లు చేతుల మీదుగా 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' ట్రోఫీ మరియు నగదు పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మ్యాచ్ నిర్వాహకులు, స్థానిక నాయకులు మరియు క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పి.జి.ఆర్.ఎస్. అర్జీల పరిష్కారం అధికారుల బాధ్యత జిల్లా రెవెన్యూ అధికారి విజయకుమార్

నెల్లూరు, అక్టోబర్ 3 : జన సముద్రం జిల్లా ప్రతినిధి

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్.) ద్వారా అందిన అర్జీలను నిర్దిష్ట గడువులోపు పరిష్కరించాల్సిన బాధ్యత సంబంధిత శాఖల అధికారులపై ఉందని జిల్లా రెవెన్యూ అధికారి, పి.జి.ఆర్.ఎస్. నోడల్ అధికారి విజయకుమార్ తెలిపారు. అధికారులు తమ లాగిన్‌లో ఉన్న అర్జీలతో పాటు నేరుగా అందిన అర్జీలను కూడా ప్రతిరోజూ పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కరించాలని ఆయన స్పష్టం చేశారు.

## అగ్నిప్రమాద బాధితునికి ఎమ్మెల్యే మద్దిపాటి అండ - నిత్యావసరాలుతో ఆదుకున్న నాయకులు

జనసముద్రం న్యూస్ /ఏలూరు జిల్లా/ అక్టోబర్ 3 /ద్వారకాతిరుమల



ద్వారకాతిరుమల మండలం పి కన్నాపురం పంచాయతీ చిన్న ఏగంపురం గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో గుదే సుబ్బారావుకు చెందిన తాటాకు ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. కట్టుబట్టలతో మిగిలిన బాధిత కుటుంబానికి గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటివెంకటరాజు అండగా నిలిచారు. తక్షణ సాయంగా పది వేల రూపాయలు అందజేశారు. యువ నాయకుడు మొగతడకల ఓం ప్రకాష్ సహకారంతో పది వేల విలువైన వంట సామగ్రి, బట్టలు, నిత్యావసర సరుకులను మండల తెలుగుదేశం అధ్యక్షుడు లంకా సత్యనారాయణ చేతుల మీదుగా అందజేశారు. గ్రామ నాయకుడు ముచ్చు శ్రీను ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఎమ్మెల్యే సహకారంతో ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని, పక్కా ఇల్లు మంజూరు చేయిస్తామని లంకా సత్యనారాయణ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, మండల టి ఎన్ టి యు జి అధ్యక్షులు పైడిమాల మధు, మండల బిసి సెల్ కార్యదర్శి మట్టా శ్రీను, బుట్టాయగూడెం మాజీ సర్పంచ్ కేత సుబ్రమణ్యం, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు కూరపాటి రమేష్, బోట్ల సాయి, గ్రామ పార్టీ నాయకులు శ్యామ్, రాజేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓటింగ్‌పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి టీజెఎస్ నేత డి.ఎస్. ప్రవీణ్ కుమార్

మల్కాజ్‌గిరి,03 అక్టోబర్ (జనసముద్రం న్యూస్):



రాబోయే పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లకు ఎన్నికల విధానంపై విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలంగాణ జనసమితి (టీజెఎస్) మేడ్చల్‌మల్కాజ్‌గిరి జిల్లా అధికార ప్రతినిధి డి.ఎస్. ప్రవీణ్ కుమార్ అన్నారు.

మల్కాజ్‌గిరిలో మీడియాతో మాట్లాడిన ఆయన.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో సాధారణ ఎన్నికలకు భిన్నంగా ప్రాధాన్యతా ఓటింగ్ విధానం ఉంటుందని తెలిపారు. ఓటర్లు తమకు నచ్చిన అభ్యర్థులకు ప్రాధాన్యత క్రమంలో 1, 2, 3 అంటూ అంకెలను నమోదు చేయాల్సి ఉంటుందని వివరించారు.

ఓటింగ్ విధానంపై అవగాహన లేకపోవడం వల్ల ఓట్లు చెల్లకుండా పోయే పరిస్థితి ఏర్పడే అవకాశం ఉందని,అందువల్లఎన్నికలకు ముందే పట్టభద్రులు, ఉపాధ్యాయులకు క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.

అర్హత కలిగిన పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఓటరుజాబితాలోతమ పేర్లను పరిశీలించుకోవాలని సూచించారు. ఓటరు నమోదుపై విద్యాసంస్థలు, ఉద్యోగ సంఘాలు కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన కోరారు.

ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనదని పేర్కొన్న ప్రవీణ్ కుమార్.. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకుని, ఎన్నికల నిబంధనల ప్రకారం తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు నమోదు, ఓటింగ్ విధానంపై మల్కాజ్‌గిరి నియోజకవర్గ పరిధిలో ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలను టీజెఎస్ ఆధ్వర్యంలో చేపడతామని ఆయన తెలిపారు.

## పల్లెపల్లెన పరుగులెడుతున్న అభివృద్ధి పండుగ








**-దేశానికే ఆదర్శంగా విద్యలో సంస్కరణలు..!**

**-స్థానిక ఎన్నికల్లో రప్పా.. రప్పా మూకలను తరిమికొట్టాలి..!**

**-ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి**

జనసముద్రం న్యూస్,పల్నాడుజిల్లా ప్రతినిధి,అక్టోబర్ 03

పల్లెపండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ ఆజీవికా మిషన్ (గ్రామీణ)' పథకం నిధులతో పల్లెపల్లెన అభివృద్ధి పరుగులెడుతోందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వివరించారు. శనివారం వెల్దుర్తి మండలంలో సుడిగాలి పర్యటన చేసి రూ.1 కోట్ల 30 లక్షలు విలువ చేసే అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసి, భూమి పూజ చేశారు. ముందుగా గొట్టిపాళ్ల గ్రామంలో 20 లక్షలతో సీసీ రోడ్లు, శిరిగిరిపాడు గ్రామంలో రూ.40 లక్షలతో సీసీ రోడ్లు, రచ్చమల్లపాడు గ్రామంలో రూ.30 లక్షలతో సీసీ రోడ్లు, మండాది గ్రామంలో 40 లక్షలతో సీసీ రోడ్లకు ఎమ్మెల్యే జూలకంటి భూమి పూజలు చేసి, శిలాఫలకాలను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మండాది గ్రామంలో ఏర్పాటు చేసినమీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

**-దేశం ఏపీవైపు చూసేలాప్రభుత్వవిద్యలో సంస్కరణలు..!**

దేశానికే ఆదర్శంగా నిలిచేలా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ విద్యలో వినూత్న సంస్కరణలు తీసుకోస్తున్నారని ఎమ్మెల్యే జూలకంటి పునరుద్ఘాటించారు. ప్రజలను ఆలోచింపజేసేలా ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు భావి తరాలకు బంగారు బాటలు వేస్తాయని ధీమా వ్యక్తం చేశారు. బీసీలకు కూటమి ప్రభుత్వం 34 శాతం రిజర్వేషన్ కల్పించాలని నిర్ణయిస్తే.., హై కోర్టులో ఆ ప్రయోజనాన్ని వైసీపీ అడ్డుకుందని మండిపడ్డారు. సుప్రీకోర్టుకు వెళ్లిన కూటమి ప్రభుత్వం బీసీలకు సామాజిక న్యాయం చేస్తోందని చెప్పారు.

బీసీ సంక్షేమాన్ని గాలికొదిలేసిన జగన్ రెడ్డి .., వారిని రాజకీయంగా అణచివేయడానికి కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు.

స్థానిక ఎన్నికల్లో అలజడులు సృష్టించాలని చూస్తే.., ఊరుకోను అని, చేస్తున్న అభివృద్ధిని చూసి కూటమి విజయానికి పట్టం కట్టి, రప్పా.. రప్పా మూకలను తరిమికొట్టాలని కోరారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు గొట్టిపాళ్ల మధు, కళ్లం రామాంజిరెడ్డి, మందలపు రామకృష్ణ, జూలకంటి చిరంజీవి రెడ్డి, అక్కిరెడ్డి, పాపిరెడ్డి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎం.ఎల్.ఎస్, పాయింట్ల ద్వారా సకాలంలో సరుకుల పంపిణీ పూర్తి చేయాలి - మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,

జనసముద్రం న్యూస్ ,అక్టోబర్ 3, 2026:
మంచిర్యాల జిల్లా ప్రతినిధి



జిల్లాలోని ఎంఎల్ఎస్ పాయింట్ల ద్వారా సరుకుల పంపిణీ, నిల్వలు, రికార్డుల నిర్వహణ సక్రమంగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. శనివారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ , పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహసిల్దార్ లతో కలిసి ఎంఎల్ఎస్ పాయింట్ల ఇన్‌చార్జిలు, డిప్యూటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్లతో సరుకుల పంపిణీ, నిల్వలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వి.రాములు, మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ఎంఎల్ఎస్ పాయింట్ల ఇన్‌చార్జిలు, డిప్యూటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్లకు పలు సూచనలు చేశారు. ఎంఎల్ఎస్ పాయింట్లకు అవసరమైన మేరకు సరుకులను సకాలంలో లిఫ్ట్ చేసుకోవాలని, లబ్ధిదారులకు సరుకుల పంపిణీని నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంఎల్ఎస్ పాయింట్లలో స్టాక్‌కు సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహించి ఎప్పటికప్పుడు నవీకరించాలని సూచించారు. ప్రతి నెల స్టాక్ వివరాలను పరిశీలించి, సంబంధిత రికార్డులతో పూర్తి స్థాయిలో రీకన్సిలియేషన్ నిర్వహించాలని ఆదేశించారు. సరుకుల నిల్వలు, పంపిణీ, లిఫ్టింగ్ తదితర అంశాలలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

## వరికపూడిశెల నిర్మించి సాగునీరిస్తాం..!

## పత్తి రైతు కూలీలతో జూలకంటి ముఖాముఖి..!





**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 03**

వరికపూడిశెల ప్రాజెక్టు పనులు ప్రారంభించి,వచ్చే ఏడాది నాటి రైతులందరికీ సాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం మండలంలో సుడిగాలి పర్యటన చేసిన ఆయన.., గంగలకుంట గ్రామ శివారు పత్తి పొలంలో పనులు చేస్తున్న కూలీలతో ముఖాముఖి నిర్వహించారు. వారితో పాటు పత్తిని తీస్తూ.. రైతుల సాధకబాధలను అడిగి తెలుసుకున్నారు.

అన్నదాత సుఖీభవ, రైతు సంక్షేమ పథకాలతో రైతాంగాన్ని కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు. అనంతరం అక్కడే ఉన్న వీరస్వామి చెరువును పరిశీలించి, సాగునీటి నిల్వకు అవసరమైన పరిస్థితిని పర్యవేక్షించారు.

## మద్యం దుకాణాల దరఖాస్తుల గడువు పొడిగింపు

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.03.**



గుడివాడ, పామర్రు, గుడ్లవల్లేరు మండలాల పరిధిలో మిగిలిన మద్యం దుకాణాలకు దరఖాస్తుల స్వీకరణ గడువును అక్టోబర్ 6వ తేదీ వరకు పొడిగించినట్లు గుడివాడ ఎక్సైజ్ సీఐ పి. వెంకటరమణ తెలిపారు. గతంలో ప్రకటించిన ఒకటో తేదీ, 5వ తేదీలు కాకుండా6వతేదీవరకుదరఖాస్తులనుస్వీకరిస్తామన్నారు . 8వ తేదీన లాటరీ ఉంటుందన్నారు.

## నేడు కాసారం గ్రామంలో జరుగనున్న స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహావిష్కరణ

### ఆవిష్కరణ చేయనున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి మండలం, అక్టోబర్ 3;**

మాచర్ల నియోజకవర్గం కారంపూడి మండలంలోని కాసారం గ్రామం లో నేడు 4.10.2026 అనగా ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి చేతుల మీదుగా స్వర్గీయ, విశ్వవిఖ్యాత, నట సర్వ భౌముడు, పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జరుగును. కావున ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో టీడీపీ నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొని విజయవంతం చేయవలిసినదిగా టీడీపీ సీనియర్ నాయకులు, కాసారం మాజీ సర్పంచ్ సయ్యిద్ రహీమ్ కోరుతున్నారు.

## గ్రామసభల్లో బాల్య వివాహాల నిర్మూలనకు తీర్మానం - కేంద్ర చొరవకు స్వాగతం పలికిన సి ఆర్ ఏ ఎఫ్

**జనసముద్రం న్యూస్ /ఏలూరు జిల్లా/ అక్టోబర్ 3**

Towards a new dawn
Ministry of Women and Child Development
Government of India

దేశవ్యాప్తంగా బాల్య వివాహాల నిర్మూలనకు అక్టోబర్ 2న నిర్వహించిన ప్రత్యేక గ్రామసభల్లో గ్రామాలను బాల్యవివాహ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు తీర్మానాలు ఆమోదించడాన్ని చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ స్వాగతించింది.కేంద్ర మహిళా శిశు అభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖల ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా 2.42 లక్షలకు పైగా ప్రత్యేక గ్రామసభలు నిర్వహించి భారత్ ను బాల్యవివాహ రహిత దేశంగా మార్చేందుకు ప్రతిజ్ఞ చేయాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది.ఈ సందర్భంగా సి ఆర్ ఏ ఎఫ్ డైరెక్టర్ డా. పి. ఫ్రాన్సిస్ తంబి మాట్లాడుతూ... బాల్యవివాహాల నిర్మూలనకు ఈ కార్యక్రమం మరింత ఊతమిస్తుందన్నారు. జిల్లా యంత్రాంగంతో సమన్వయంతో తమ సంస్థ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. సి ఆర్ ఏ ఎఫ్ అనేది భారత్ లో బాలల రక్షణ కోసం పనిచేస్తున్న 300కి పైగా సంస్థల నెట్ వర్క్ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ లో భాగస్వామ్య సంస్థగా 782 జిల్లాల్లో పనిచేస్తోందన్నారు






## కాలుష్య నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి

## రైస్ మిల్లుల యజమానులకు కాలుష్య నియంత్రణ మండలి ఈ .ఈ అశోక్ కుమార్

**నెల్లూరు, సెప్టెంబర్ 3, జన సముద్రం జిల్లా ప్రతినిధి**

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని నెల్లూరు నగర పరిధిలోని 64 రైస్ మిల్లుల యజమానులు కాలుష్య నియంత్రణ మండలి నిబంధనలకు అనుగుణంగా మిల్లులను నడపాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి నెల్లూరు ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ అశోక్ కుమార్ సూచించారు. నెల్లూరులోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సమావేశ మందిరంలో ఈరోజు మిల్లుల యజమానులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ... ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే కాలుష్యాన్ని నివారించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్.. రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ కృష్ణయ్యల సూచనల మేరకు ఈ సదస్సులను నిర్వహిస్తున్నామన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం వ్యతిరేకం కాదని.. ప్రజలకు ఇబ్బందులు కలిగించకుండా నిర్వహించుకోవాలని చెప్పడమే తమ ఉద్దేశమన్నారు.

నెల్లూరు నగర పరిధిలోని

రైస్ మిల్లులు వెలువరిస్తున్న కాలుష్యం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని పలువురు ప్రజాప్రతినిధులు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చారన్నారు. గత రెండు సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి నెల్లూరు ప్రాంతీయ కార్యాలయ అధికారులు 64 రైస్ మిల్లులను ప్రత్యక్షంగా పరిశీలించి కాలుష్యం వెలువడకుండా



అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వస్తున్న యంత్రాలను బిగించుకోవాలని పలు మార్లు సూచించారు. 33 మంది మిల్లుల యజమానులు మాత్రమే వీటికి స్పందించి బా యిలర్ల నుంచి వచ్చే. దుమ్మును అరికట్టే యంత్రాలను బింగించు కున్నారన్నారు. 31 మిల్లుల యజమానులు కూడా కాలుష్య ప్రమాణాలను పాటించే చర్యలను చేపట్టాలని అశోక్ కుమార్ సూచించారు.

బాయిలర్ల నుంచి వెలువడే దుమ్ము ను నివారించేందుకు అవసరమైన పరికరాలు బిగించే వరకూ బాయిలర్ లను నడపవద్దని సూచించారు.

అయినా నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న మిల్లులకు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి మార్గదర్శకాలకు అనుగుణంగా జరిమానా విధించనున్నామని చెప్పారు.

కాలుష్య నియంత్రణకు అవసరమైన సాంకేతిక పరికరాల వినియోగం. .. వాటి నిర్వహణపై త్వరలోనే ఒక వర్క్ షాప్ ను కూడా నిర్వహిస్తామన్నారు. బాయిలర్లతోపాటు ఇతర



యంత్రాల నిర్వహణపై ఉద్యోగులకు నిపుణులు అవగాహన కల్పిస్తారన్నారు. ప్రతి మిల్లులో కూడా గ్రీన్ బెల్ట్ ను అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని యజమానులు గుర్తుంచుకోవాలన్నారు. మిల్లులో నుంచి విలువ ఆధారిత ఉత్పత్తులను తయారు చేయవచ్చన్నారు. ఏయే ఉత్పత్తులు తయారు చేయవచ్చనే అంశంపై కూడా ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తామన్నారు.

కాలుష్య నియంత్రణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ గా ఉందని..ఈ విషయంపై అందరూ కూడా దృష్టి సారించాలని అశోక్ కుమార్ కోరారు. ఈ సందర్భంగా రైస్ మిల్లు యజమానులు లేవనెత్తిన పలు సందేహాలను ఆయన నివృత్తి చేశారు.

ఈ సమావేశంలో నెల్లూరు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రంగయ్య నాయుడు.. నాయకులు సుబ్రమణ్యం రెడ్డి.. కోటేశ్వరరావు. పలువురు మిల్లుల యజమానులు పాల్గొన్నారు.

## దామర మడుగు సిపిఎం గ్రామ పార్టీ సభ్యులు రాజీనామా.

- అవినీతికి పాల్పడుతున్న గండవరపు సీనయ్య నేతృత్వంలో పని చేయలేం
- గతంలో పలువురు రాజీనామాలు, తాజాగా మరో నలుగురు రాజీనామాలు.
- ఆరోపించిన దామరమడుగు సిపిఎం గ్రామ పార్టీ కమిటీ సభ్యులు

**నెల్లూరు, అక్టోబర్ 3, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

బుచ్చిరెడ్డిపాలెం లోని దామరమడుగు గ్రామం సిపిఎం గ్రామ కమిటీ నుంచి నలుగురు గ్రామ కమిటీ నాయకులు రాజీనామా చేసినట్లు శనివారం విలేకరుల సమావేశం నిర్వహించి వారు తెలిపారు.



సిపిఎం మాజీ సర్పంచ్ గండవరపు సీనయ్య అక్రమాలకుపాల్పడుతున్నారని ఆధారాలతో సహా సిపిఎం జిల్లా కమిటీకి ఫిర్యాదు చేసినప్పటికీ తాత్కాలికంగా గండవరపు సీనయ్యను సస్పెండ్ చేసి కొంతకాలం తర్వాత పదోన్నతి కల్పించి మరీ పార్టీలో చేర్చుకున్నారని, సిపిఎం పార్టీ జక్కా వెంకయ్య, పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను విలువలను మార్గంగా చేసుకొని నడుస్తున్న పార్టీ అని అటువంటి పార్టీలో అక్రమాలకు పాల్పడుతున్న గండవరపు సీనయ్య ఆధ్వర్యంలో పనిచేయడం అర్థం లేనిదని వారు ఆరోపించారు.

ఈనేపథ్యంలోపలువురుసిపిఎంనాయకులు ఇప్పటికే రాజీనామాలు చేయగా తాజాగా మరో నలుగురు రాజీనామా సమర్పించినట్లు వెల్లడించారు.

## పల్లె పండుగ 3.0 విజయవంతశీ చేయుటకు సహకరించిన నాయకులకు ఉదయగిరి నియోజకవర్గ ప్రజలు, కూటమి కార్యకర్తలు, నాయకుల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్.



**నెల్లూరు, అక్టోబర్ 3, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

నెల్లూరుపల్లెపండుగ3.0కార్యక్రమాన్నివిజయవంతం గా నిర్వహించేందుకు సహాయ సహకారాలు అందించిన రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు, జిల్లా నాయకులు, అధికారులు, కూటమి నేతలను ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రజల భాగస్వామ్యంతో పల్లె పండుగ 3.0 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడంలో సహకరించిన దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, నెల్లూరు జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర , నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి , సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి , నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, నెల్లూరు జిల్లా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి ను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి, ఉదయగిరి నియోజకవర్గ ప్రజలు, కూటమి కార్యకర్తలు, నాయకుల తరపున ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

అదేవిధంగా, ఇంచార్జి మంత్రివర్యులు ఫరూక్ అబ్దుల్లా , పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, విద్యుత్ శాఖ మంత్రి శ్రీ గొట్టిపాటి రవికుమార్, రోడ్లు, భవనాల శాఖ మంత్రి శ్రీ బి.సి. జనార్ధన్ రెడ్డి, జలవనరుల శాఖ మంత్రి శ్రీ నిమ్మల రామానాయుడు , నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు శ్రీ బీద మస్తాన్ రావు , కార్యక్రమ పరిశీలకులు, పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు, కోవూరు శాసనసభ్యురాలు శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, కావలి శాసనసభ్యులు దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి, కనిగిరి శాసనసభ్యులు శ్రీ ముక్కు ఉగ్రనరసింహా రెడ్డి, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరు నాగేశ్వరరావు, గిద్దలూరు శాసనసభ్యులు ముట్టుమాల అశోక్ రెడ్డి , ఒంగోలు శాసనసభ్యులు దామంచెర్ల జనార్దన్, గూడూరు శాసనసభ్యులు పాశం సునీల్. వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్లరామకృష్ణ,సూళూరుపేటశాసనసభ్యురాల ు నెలవల విజయశ్రీ , శాసనమండలి సభ్యులు శ్రీ కంచెర్ల శ్రీకాంత్, వక్ఫ్ బోర్డు రాష్ట్ర చైర్మన్ ఎస్.కె. అబ్దుల్ అజీజ్, ఏపీ ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ చైర్మన్ శ్రీ జెడ్. శివప్రసాద్, ఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి , కనీస వేతనాల బోర్డు రాష్ట్ర చైర్మన్ పెల్లకూరు శ్రీనివాసులు రెడ్డి, ఆక్వా కల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ రాష్ట్ర చైర్మన్, శ్రీ ఆనం వెంకట రమణారెడ్డి , ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ శ్రీ పొలంరెడ్డి దినేష్ రెడ్డి , టిడ్కో రాష్ట్ర చైర్మన్ శ్రీ వేములపాటి అజయ్ కుమార్, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య , జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (ఐజజదీ) చైర్మన్ మెట్టుకూరు ధనుంజయ రెడ్డి కి, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు శ్రీ మీగడ ఓబుల్ రెడ్డి కి పత్రికాముఖంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

అలాగే, జోనల్ కోఆర్డినేటర్ గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్సీ మంతెన వెంకట సత్యనారాయణ రాజు, ప్రాంగణ పరిశీలకులు, మాజీ హుండి ఎమ్మెల్యే ప్రస్తుత చైర్మన్ మంతెన రామరాజు, కృష్ణా జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ బండారు హనుమంతరావు, జిల్లా కలెక్టర్ శ్రీ హిమాన్షు శుక్లా , జిల్లా ఎస్పీ శ్రీమతి అజిత వేజెండ్ల , వివిధ శాఖల జిల్లాలోని అధికారులకు, ఉదయగిరి నియోజకవర్గ ప్రజలు, కూటమి కార్యకర్తలు, నాయకులు తరపున ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు..

అదేవిధంగా పల్లె పండుగ 3.0 కార్యక్రమమునకు మండలాలవారీగాపరిశీలకులుగావ్యవహరించినటు వంటి సీతారామపురం మండల పరిశీలకులు గుంటూరు పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్, ఉదయగిరి మండల పరిశీలకులు ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య, వరికుంటపాడు మండల పరిశీలకులు ఆంధ్రప్రదేశ్ ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల బోర్డు సభ్యులు కే.కే. చౌదరి, కొండాపురం మండల పరిశీలకులు బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులు గొల్లపూడి సుబ్బారావు, జలదంకి మండల పరిశీలకులు ఆంధ్రప్రదేశ్ వన్యకుల క్షత్రియ సహకార ఆర్థిక సంస్థ సభ్యులు సి.ఆర్. రాజన్ , కలిగిరి మండల పరిశీలకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాల-ఏకరి, ఏకిల, వ్యాకుల, ఏకిరి, నాయనివారు, పాలెగారు, తొలగరి, కావలి సంక్షేమ అభివృద్ధి సొసైటీ ప్రతినిధి శ్రీ కందూరి నాగేశ్వర నాయుడు , వింజమూరు మండల పరిశీలకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ మిషన్ సభ్యులు శ్రీ మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి , దుత్తలూరు మండల పరిశీలకులు ఆంధ్రప్రదేశ్ యాదవ సంక్షేమ మరియు అభివృద్ధి సంస్థ సభ్యులు జి. నరసింహ యాదవ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజల సంక్షేమం, మౌలిక వసతుల మెరుగుదలే లక్ష్యంగా నిర్వహించిన పల్లె పండుగ 3.0 కార్యక్రమం విజయవంతం కావడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల ప్రతినిధులు, ప్రజలు అందించిన సహకారం ఎంతో కీలకమని ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ పేర్కొన్నారు.

నాయకుల సూచనలు, అధికారుల సమన్వయం, కార్యకర్తల కృషి, ప్రజల భాగస్వామ్యం కలిసివచ్చినప్పుడే ఇలాంటి భారీ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడం సాధ్యమవుతుందని ఆయన తెలిపారు.

భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అందరి సహకారం కొనసాగాలని ఆకాంక్షించారు.

పల్లె పండుగ 3.0 విజయవంతం కావడం సమిష్టి కృషికి, సమన్వయానికి, ప్రజల భాగస్వామ్యానికి నిదర్శనమనిపేర్కొంటూ,కార్యక్రమంవిజయవంతాని కి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఉదయగిరి నియోజకవర్గ ప్రజలు, కూటమి కార్యకర్తలు, నాయకులు తరపున ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఇది కాలువ కాదు.. రహదారే!




**- భీమవరం టౌన్ రైల్వే స్టేషన్ వద్ద ఆర్ అండ్‌బీ రహదారి దుస్థితి**

**- అధికారులు స్పందించాలని ప్రయాణికులు వినతి**

భీమవరం అక్టోబర్ 03 జనసముద్రం ప్రతినిధి

భీమవరం టౌన్ రైల్వే స్టేషన్ సమీపంలోని ఆర్ అండ్ బీ రహదారి చెరువును తలపిస్తోంది. ఇటీవల కురిసిన వర్షాలకు రహదారిపై భారీగా నీరు నిలిచిపోవడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారిపై ఏర్పడిన గుంతల్లో వర్షపు నీరు నిలిచిపోవడంతో గుంతలు కనిపించక వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది. రైల్వే స్టేషన్‌కు రాకపోకలు సాగించే ప్రయాణికులు సైతం ఇబ్బందులు పడుతున్నారు.

ఆర్ అండ్‌బీ అధికారులు స్పందించి రహదారిపై నిలిచిన నీటిని తొలగించడంతో పాటు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

# మునికూడలి పంచాయతీకి స్వచ్ఛ పురస్కారం




తూర్పుగోదావరి/ సీతానగరం/ అక్టోబర్ 03/ జనసముద్రం న్యూస్ :

అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా నిర్వహించిన 'స్వచ్ఛత హి సేవా' కార్యక్రమంలో స్థానిక మండలం మునికూడలి గ్రామ పంచాయతీకి అవార్డులు వరించాయి. గ్రామంలో గ్రీన్ అంబాసిడర్‌గా సేవాలందిస్తున్న గోలి బులిరాజు ఉత్తమ 'స్వచ్ఛ గ్రీన్ అంబాసిడర్' అవార్డును దక్కించుకోగా, పంచాయతీకి 'స్వచ్ఛ సోక్ పిట్' అవార్డు లభించింది.

రాష్ట్ర సినిమాటోగ్రఫీ, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరిల చేతుల మీదుగా బులిరాజు ఈ పురస్కారాన్ని అందుకున్నారు. మునికూడలి పంచాయతీకి రెండు విభాగాల్లో అవార్డులు రావడం పట్ల ఎంపీడీవో ఎం. భారతి శనివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

# మాజీ ఎంపీపీ కొడాలికి పిత వియోగం.




జన సముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.03.

మండలంలోని డోకిపర్రుకు చెందిన వైఎస్సార్ సీపీ నేత, మాజీ ఎంపీపీ కొడాలి సురేష్‌కు పిత వియోగం ఏర్పడింది. శనివారం కొడాలి సంసోన్(61) మతి చెందారు. సంసోన్ భౌతిక ఖాయానికి వైఎస్సార్ సీపీ రాష్ట్ర సీనియర్ నాయకుడు దుక్కిపాటి శశిభూషణ్‌తో పాటు పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి, నివాళులర్పించి... సురేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు పాలడుగు రాంప్రసాద్, కసుకుర్తి బాబ్జి, శాయన రవి, పామిరెడ్డి సతీష్‌రెడ్డి, మహ్మద్ బాజీ, వీర్ల శివయ్య, కనుమూరి రామిరెడ్డి, నారాయణరెడ్డి, త్రినాథ్‌రెడ్డి, నందివాడ మాజీ ఎంపీపీ పెయ్యల ఆదాం తదితరులు పాల్గొన్నారు.

# 525మంది రోగులకు ఉచిత వైద్యం.



జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం అక్టోబర్.03.

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు, ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ సి.ఎల్.వెంకట్రావు ఆధ్వర్యంలో గుడ్లవల్లేరు వైద్య శిబిరంలో శనివారం ఉచిత వైద్య పరీక్షలు చేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 525మందికి రోగులకు వైద్యులు వైద్య పరీక్షలు చేశారు. గ్యాస్ట్రో ఎంట్రాలజీ ఆరోగ్య సమస్యలున్న రోగులకు డాక్టర్ సి.ఎల్.వెంకట్రావు, దంత సమస్యలకు ఏలూరు సెయింట్ జోసఫ్ డెంటల్ వైద్యులు, గుండె సంబంధ వ్యాధులకు విజయవాడ సీవీఆర్ మల్టీ స్పెషాల్టీ హాస్పటల్ వైద్యులు తమ వైద్య సేవలను రోగులకు అందించారు. అనంతరం ఉచిత మందులను పంపిణీ చేశారు. ఆదివారం వచ్చే రోగులకు విజయవాడ కామినేని హాస్పటల్, విజయవాడ ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి, గుడివాడ హోమియో డాక్టర్ భవాని, గుడ్లవల్లేరు ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి, హైదరాబాదు మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ హరిహర్ వైద్య పరీక్షలు చేయనున్నట్లు డాక్టర్ వెంకట్రావు తెలిపారు.

## గుణ్ణంపల్లి స్కూలుకు అండగా ఎమ్మెస్సార్ ట్రస్ట్ - బెంచీల విరాళం

జనసముద్రం న్యూస్/ఏలూరు జిల్లా/అక్టోబర్ 3/ద్వారకాతిరుమల

ద్వారకాతిరుమల మండలం గుణ్ణంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎంఎస్ఆర్ ట్రస్ట్ అండగా నిలిచింది. ట్రస్ట్ తరపున మొగతడకల శ్రీనివాసరావు వారి సతీమణి మాజీ జడ్పిటిసి లక్ష్మీ రమణి రూ.2 లక్షల విలువ గల బెంచీలను పాఠశాలకు విరాళంగా అందజేశారు.విద్యార్థుల సౌకర్యార్థం బెంచీలు అందించడం అభినందనీయమని ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.



పాఠశాలకు బెంచీలను అందజేస్తున్న శ్రీనివాసరావు, లక్ష్మీ రమణి

విద్యాభివృద్ధికి సహకరిస్తున్న శ్రీనివాసరావుకు పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది.

# ముగ్గుళ్ళ అంగన్వాడి కేంద్రం నందు "మాతా-శ్రామిక సేవోత్సవం"

తూర్పుగోదావరి/ సీతానగరం/ అక్టోబర్ 03/ జనసముద్రం న్యూస్ :

స్థానిక ముగ్గుళ్ళ గ్రామంలోని అంగన్వాడి కేంద్రం నందు బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మట్టాడి వెంకటరమణ ఆధ్వర్యంలో "మాతా-శ్రామిక సేవోత్సవం" కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన మాసోత్సవంలో భాగంగా ముగ్గుళ్ళ, ఇనుగంటివారిపేట గ్రామాల్లోని 7 అంగన్వాడి సెంటర్లో గల గర్భిణులకు శ్రీమంతాలు మరియు అంగన్‌వాడీ సిబ్బందికి ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఏపీ ఆర్ చౌదరి, టిడిపి మండల అధ్యక్షులు గెద్దం తిమ్మయ్య, ఓబిలినేని కృష్ణ చైతన్య, బిజెపి మండల అధ్యక్షురాలు రాపాక వెంకటలక్ష్మి, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు పాలడుగుల శ్రీవిద్య, బిజెపి మండల ఉపాధ్యక్షురాలు మట్టాడి రామ తులసి, సొసైటీ చైర్మన్ గెద్దం కృష్ణ, రుద్రం నాగేశ్వరరావు, చాపర్ల సత్తిబాబు, గెద్దం కొటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ బీసీ ద్రోహి



**- బీసీల ఆగ్రహజ్వాలల్లో వైకాపా బూడిదవ్వడం ఖాయం**

**- నెల్లూరులో బీసీ నేతల తీవ్ర ఆగ్రహం పూలే విగ్రహం వద్ద బీసీ నాయకుల భారీ నిరసన..**

**- వైకాపా కుట్రలపై సమరశంఖం స్థానిక ఎన్నికల్లో చరమగీతం పాడుతాం**

**- బీసీలకు 34% రిజర్వేషన్లను అడ్డుకున్న వైకాపాకు తగిన బుద్ధి చెప్తాం: కప్పిర శ్రీనివాసులు**

**- 16,800 మంది బీసీల పొట్ట కొట్టిన వైకాపా..**

**- నెల్లూరులో బీసీ సెల్ ఆధ్వర్యంలో తీవ్ర నిరసనకూటమి ప్రభుత్వానికి బీసీల జైకొట్టు..**

**- వైకాపా బీసీ వ్యతిరేక విధానాలపై మండిపడిన నాయకులువైసీపీకి చెంపపెట్టులా కూటమి అభ్యర్థులను గెలిపిస్తాం:**

**నెల్లూరు బీసీ నేతల స్పష్టీకరణ**

నెల్లూరు, అక్టోబర్ 3, సముద్రం జిల్లా ప్రతినిధి

గత వైకాపా ప్రభుత్వం బీసీల పొట్ట కొట్టి, వారి రాజ్యాంగ హక్కులను కాలరాసిందని నెల్లూరు జిల్లా బీసీ నాయకులు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. నెల్లూరు నగరం బాలాజీ నగర్‌లోని సావిత్రీబాయి పూలే విగ్రహం వద్ద బీసీ సెల్ అధ్యక్షులు మరియు రాష్ట్ర వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ కప్పిర శ్రీనివాసులు ఆధ్వర్యంలో బీసీ నాయకులు భారీ ఎత్తున నిరసన ప్రదర్శన చేపట్టారు. పూలే విగ్రహానికి పాలభిషేకం చేసి, పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం, జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైకాపా బీసీ ద్రోహిగా మారిందని విమర్శిస్తూ నినాదాలు చేశారు..నెల్లూరులో వైకాపా బీసీ వ్యతిరేక కుట్రలపై బీసీ వర్గాలు సమరశంఖం పూరించాయి. ఎన్టీఆర్ కాలం నుండి బీసీలకు అండగా ఉన్న తెలుగుదేశం పార్టీ, నేడు చంద్రబాబు నాయుడు నేతృత్వంలో స్థానిక సంస్థల్లో బీసీలకు 34% రిజర్వేషన్లు కల్పించేందుకు జీవోలు ఇస్తుంటే, వైకాపా నేతలు కుట్రపూరితంగా కోర్టులకు వెళ్లి ఆ రిజర్వేషన్లను అడ్డుకున్నారని బీసీ నాయకులు మండిపడ్డారు. వైకాపా తమ స్వార్ధ రాజకీయం కోసం బీసీ రిజర్వేషన్లను కుదించడం వల్ల, పంచాయతీ, మున్సిపల్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల్లో దాదాపు 16,800 మంది బీసీ నాయకుల రాజకీయభవిష్యత్తునుఅడ్డంగానరికిబలితీసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఒకవైపు బీసీల నోట్లో మట్టికొడుతూ, మరోవైపు తమ అనుకూల పత్రికల్లో చెత్త ప్రచారాలు చేస్తూ బీసీలను మోసం చేయడం వైకాపాకే చెల్లిందని ఎద్దేవా చేశారు. బీసీలను అణచివేయాలని చూసిన వైకాపాకు, వారి ఉసురు ఖచ్చితంగా తగులుతుందని హెచ్చరించారు. రాబోయే మున్సిపాలిటీ, కార్పొరేషన్ మరియు స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలందరూ ఏకమై, కూటమి మద్దతు ఇచ్చే అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. ఆ గెలుపుతో వైకాపా బీసీ ద్రోహానికి చెంపపెట్టులా సమాధానం చెప్పి, ఆ పార్టీకి రాజకీయంగా శాశ్వత చరమగీతం పాడుతామని బీసీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీలు ఉపాధ్యక్షుడు ధర్మవరపు సుబ్బారావు ,నగర అధ్యక్షుడు మామిడాల మధు,రాష్ట్ర బీసీ నాయకులు పి ఎల్ రావు,బీసీ నాయకులు షేక్ ఖాదర్బాషా,ఆర్ఆర్ రాము,బండిప్రసాద్,అన్నంగిప్రసాద్,నాగేంద్ర,చిన్న, పెంచలయ్య, వందవాసి రంగా, నారా శ్రీనివాసులు నాయుడు, అక్బర్, దస్తగిరి, బీసీ నాయకురాలు విజయమ్మ,మరియు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి విస్తరణకు సహకరించని విద్యుత్ శాఖ అధికారులు



**- విస్తరణ పనులకు అడ్డంకిగా విద్యుత్ స్తంభాలు**

**- ప్రజలకు తప్పని ఇబ్బందులు**

**- ఇబంది కరంగా మారిన ప్రయాణికులు ప్రయాణం**

**- అధికారులు స్పందించాలంటున్న స్థానికులు, ప్రయాణికులు**

భీమవరం అక్టోబర్ 3 జనసముద్రం ప్రతినిధి

రహదారి విస్తరణ పనులకు విద్యుత్ శాఖ అధికారుల సహకారం లేకపోవడంతో పనులు ముందుకుసాగడంలేదనేఆరోపణలువినిపిస్తున్నాయి. భీమవరం నుండి లోసరి వెళ్లే ప్రధాన ఆర్ అండ్ బి రహదారి డిఎన్ఆర్ కళాశాల సమీపంలో విస్తరణకు అవసరమైన ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు ఉండటంతో వాటిని తొలగించడం లేదా పక్కకు మార్చాల్సి ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు స్పందించడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. దీంతోరహదారివిస్తరణపనులుఆలస్యమవుతున్నాయని, వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెబుతున్నారు. ఇప్పటికే రహదారి ఇరుకుగా ఉండటంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని, విస్తరణ పూర్తయితే సమస్య కొంతవరకు పరిష్కారమయ్యే అవకాశం ఉందని స్థానికులు అంటున్నారు. రహదారి అభివృద్ధి పనులకు ఆటంకంగా ఉన్న విద్యుత్ స్తంభాలను పరిశీలించి, అవసరమైన చోట్ల మార్పిడి చేపట్టి విస్తరణ పనులకు సహకరించాలని ప్రజలు విద్యుత్ శాఖ అధికారులను కోరుతున్నారు.

# ఆర్‌డీఓ గురజాల క్షేత్ర పర్యటన: కొతపల్లి, 7వ మైలు తల్లపల్లిలో అనధికార లేఅవుట్లు, భూముల పరిశీలన

జన సముద్రం న్యూస్ ,
పల్నాడు జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 03

మాచర్ల మండలంలోని కొతపల్లి, 7వ మైలు తల్లపల్లి గ్రామాల్లో అనధికార లేఅవుట్లు, వివాదాస్పద భూములపై వచ్చిన వార్తల నేపథ్యంలో రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్‌డీఓ) గురజాల శనివారం క్షేత్ర పర్యటన నిర్వహించారు.

**పర్యటన వివరాలు**

ఆర్‌డీఓ గురజాల కొతపల్లి, 7వ మైలు తల్లపల్లి గ్రామాల్లో అనధికార లేఅవుట్లు, వ్యతిరేక వార్తల్లో ప్రస్తావించినభూములనుస్వయంగా పరిశీలించారు. స్థానిక రెవెన్యూ సిబ్బంది, గ్రామ అధికారులతో కలిసి భూమి రికార్డులు, సర్వే నంబర్లు, లేఅవుట్ అనుమతులపై ఆరా తీశారు.

అనధికారంగా భూములు కట్టడం, అక్రమ అమ్మకాలు, లేఅవుట్ నిబంధనల ఉల్లంఘనపై ఫిర్యాదులు ఉన్నట్లు తెలుస్తోంది.



తదుపరి చర్యలు

పరిశీలన అనంతరం అధికారులకు అవసరమైన ఆదేశాలు జారీ చేయనున్నట్లు సమాచారం.

అనధికార లేఅవుట్లపై చట్టపరమైన చర్యలు, భూమి రికార్డుల సరిదిద్దుబాటు, బాధితులకు న్యాయం చేయడంపై దృష్టి సారించనున్నారు.

త్వరలోనే పూర్తి నివేదిక సిద్ధం చేసి ఉన్నత అధికారులకు సమర్పించనున్నట్లు తెలుస్తోంది.



స్థానికుల స్పందన గ్రామస్తులు అనధికార లేఅవుట్ల వల్ల తమ భూములు, నివాసాలకు ఇబ్బందులు కలుగుతున్నాయని, చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారుల పర్యటనపై హర్షం వ్యక్తం చేస్తూ, త్వరగా పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు.

ఈ పర్యటనతో అనధికార లేఅవుట్లు, భూ వివాదాలపై చర్యలు తీసుకునే అవకాశం ఉందని స్థానికులు భావిస్తున్నారు.

# శ్రీ వేంకటేశ్వరుని దర్శనానికి పోటెత్తిన భక్తజనం.



జన సముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.03.

మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలోని భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు శనివారం భక్తజనం తండోపతండాలుగా బారులు తీరారు. భక్తులు తమ తమ మొక్కుబడులను భక్తి



ప్రపత్తులతో తీర్చుకున్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన వేలాది మంది భక్తులకు భారీ అన్న సమారాధనను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి ఆధ్వర్యంలో జరిగిందని నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ తెలిపారు. వేలాది



మందిభక్తులు అన్న ప్రసాదాల్ని స్వీకరించారన్నారు. తొలుత స్వామివారికి విశేషాభిషేకాలతో పాటు ప్రత్యేక పూజల్ని వేద పండితులు చేపట్టారు. స్వామివారి దర్శనానికి అధికసంఖ్యలో భక్తులు బారులు తీరారు.

స్వామివారు సర్వ పుష్పాలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు తీర్ధ ప్రసాదాల్ని స్వీకరించారు.



# అంగన్‌వాడీలకు సన్మానం.

జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.03

మండల కేంద్రంలోని పది అంగన్‌వాడీ కేంద్రాలకు సంబంధించిన కార్యకర్తలను అంగన్‌వాడీ ఉత్సవాల్లో భాగంగా శనివారం సన్మానించారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు డాక్టర్ సి.ఎల్.వెంకట్రావు, బీజేపీ నాయకులు అట్లూరి దిలీప్, డాక్టర్ అగ్నిహోత్రం ఫణిగోపాల్, రామినేని వెంకటకష్ణ, లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ వైపీసీ ప్రసాద్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అబ్దుల్ నసీరున్నీసా, అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పండుగ 3.0లో రూ  కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన







**నరసాపురం అక్టోబర్ 03 జనసముద్రం ప్రతినిధి**

నరసాపురం గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులను మెరుగుపరిచే లక్ష్యంతో నిర్వహిస్తున్న పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా నరసాపురంమండలంలోనిపలుగ్రామపంచాయతీ ల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. పాతనవరసపురం, వై.ఎస్.పాలెం, ఎల్.బీ.చర్ల, బియ్యపుతిప్ప, వేములదివి ఈస్ట్, దర్బారేవు, సారవ, లక్ష్మణేశ్వరం గ్రామ పంచాయతీలలో బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, గోకులాల నిర్మాణ పనులకు ప్రభుత్వ విప్, నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, నరసాపురం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు శంకుస్థాపన చేశారు. పల్లె పండుగ 3.0 ద్వారా గ్రామాల్లో రహదారులు, డ్రైనేజీలు, తాగునీరు, పారిశుద్ధ్యం, పశుసంవర్ధక వసతులు తదితర మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసి గ్రామీణ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా పనులు చేపడుతున్నట్లు నాయకులు తెలిపారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం అవసరమైన మౌలిక వసతుల పనులను

దశలవారీగా పూర్తి చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నరసాపురం నియోజకవర్గ వివిధ హోదాలలో ఉన్న కూటమి నాయకులు కార్యకర్తలు స్థానిక గ్రామ ప్రజలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 30 లక్షలతో షాదీఖానా నిర్మాణానికి శంకుస్థాపన
## అర్ధవీడులో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి శ్రీకారం





**అర్ధవీడు అక్టోబర్ 3 (జన సముద్రం న్యూస్)**

అర్ధవీడు మండలంలో అభివృద్ధి పనులకు గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. శనివారం అర్ధవీడులో పర్యటించిన ఎమ్మెల్యే పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇందులో భాగంగా రూ.30 లక్షల వ్యయంతో నిర్మించనున్న షాదీఖానా భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్ధవీడు మండలంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. షాదీఖానా నిర్మాణం పూర్తయితే ముస్లిం మైనారిటీ ప్రజలకు వివాహాలు, ఇతర శుభకార్యాలు నిర్వహించుకునేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

అలాగే మండలంలోని రహదారుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు.

రూ. షాదీఖానా నిర్మాణానికి శంకుస్థాపన చేయడం పట్ల మండల ముస్లిం మైనారిటీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్‌రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల ముస్లిం మైనారిటీ నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఆరో రోజూ కొనసాగిన.. గురుకుల పార్ట్‌టైమ్ ఉద్యోగుల మహా ధర్నా

**- జరిపిన చర్చలు ప్రకారం మాట తప్పకుండ సమస్యలు పరిష్కరించాలి**

**- జీతాలు వెంటనే ఇస్తామన్నారు నేటికీ పడలేదు**






**జనసముద్రంన్యూస్, అక్టోబర్ 2 ;**

విజయవాడ ధర్నా చౌక్‌లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల విద్యాలయాల సంస్థలో పనిచేస్తున్న పార్ట్‌టైమ్ టీచర్లు, లెక్చరర్లు, సిబ్బంది నిర్వహిస్తున్న మహా ధర్నా శుక్రవారం ఐదో రోజుకు చేరుకుంది. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఉద్యోగులు మహా ధర్నాను కొనసాగించారు. ఈ మహా ధర్నాకు కెవిపియస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంద్ర మాల్యాద్రి అధ్యక్షత వహించారు. అమరావతి పార్టీ ఏపీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి (అమరావతి పార్టీ ఏపీ ఉపాధ్యక్షులు శికాపల్లి శరత్ బాబు సూచన మేరకు), న్యాయవాది జైభీమ్ రావు, భారత్ పార్టీ అధ్యక్షులు జడా శ్రావణ్ కుమార్, మాజీ శాసనమండలి సభ్యులు ఎస్. రామకృష్ణ, విశ్వ కళా మండలి రాష్ట్ర అధ్యక్షులు కుటుంబరావు, ఏపీ ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణ రాజు, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులుకె.ఉమామహేశ్వరరావు,సీపీఐ(ఎంఎల )లిబరేషన్‌నాయకులు డి.హరనాథ్, ఏఐసీసీటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉదయ్ కిరణ్, ఏపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవలింగరాజు తదితరులు హాజరై పార్ట్‌టైమ్ ఉద్యోగుల పోరాటానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

గురుకులాల్లో పనిచేస్తున్న పార్ట్‌టైమ్ టీచర్లు, లెక్చరర్లకు గత కొన్ని నెలలుగా వేతనాలు అందకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు తెలిపారు.

పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేస్తామని అధికారులు హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పటివరకు అమలు చేయకపోవడం బాధాకరమన్నారు.

పార్ట్‌టైమ్ ఉద్యోగులను కాంట్రాక్ట్ ఉద్యోగులుగా మారుస్తామని హామీ ఇచ్చి మాట తప్పడంతో గత్యంతరం లేక మహా ధర్నా చేపట్టాల్సి వచ్చిందన్నారు. ఐదు రోజులుగా విజయవాడ ధర్నా చౌక్‌లో నిరసన కొనసాగుతున్నా ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఎటువంటి సంప్రదింపులు జరగకపోవడం విచారకరమన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయడానికి సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లకు బడ్జెట్ కేటాయిస్తున్న ప్రభుత్వం, గురుకులాల ద్వారా విద్యార్థులను తీర్చిదిద్దుతున్న పార్ట్‌టైమ్ టీచర్లు, లెక్చరర్లు, సిబ్బందికి వేతనాలు చెల్లించలేని పరిస్థితి రావడం సిగ్గుచేటని నాయకులు విమర్శించారు.

విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువగళం సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం పార్ట్‌టైమ్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

**ప్రధాన డిమాండ్లు**

- పార్ట్‌టైమ్ టీచర్లు, లెక్చరర్లకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలి.
- రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా విధులు, బాధ్యతలు నిర్వహిస్తున్నందున సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి.
- పార్ట్‌టైమ్ విధానాన్ని రద్దు చేసి కాంట్రాక్ట్ ఉద్యోగులుగా నియమించాలి.
- ఉద్యోగ భద్రత కల్పించాలి.
- దీర్ఘకాలంగా పనిచేస్తున్న ఉద్యోగుల సర్వీసును పరిగణనలోకి తీసుకుని తగిన న్యాయం చేయాలి.
- ఉద్యోగులతో చర్చలు జరిపి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి.

పార్ట్‌టైమ్ ఉద్యోగులతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన అధికారులు, మంత్రి హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడాన్ని నిరసిస్తూ మహా ధర్నాను కొనసాగిస్తున్నామని నాయకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అమరావతి పార్టీ ఏపీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి, పార్ట్‌టైమ్ ఉద్యోగుల నాయకులు మున్నెల్లి గురురత్నం, మురగారెడ్డి, యేసోబు, చినబాబు, వర్మ, సునీత, గిరిజా, గోవిందు, శెట్టి శివ, కమలా, అనిల్, శ్రీనివాస్, అమర్నాథ్ రెడ్డి, ప్రకాష్, ఆహ్వానం, కిషోర్, నాగరాజు, శ్యామ్, విజయ్ కుమార్, వాసుదేవరావు, శ్రీనివాసరావు, ప్రవీణ రెడ్డి, మోహన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు అమలు చేయాలి

**జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, అక్టోబర్ 03,**



భవన నిర్మాణ కార్మికులకు పాత చట్టంలో ఉన్న అన్ని సంక్షేమ పథకాలను పునరుద్ధరించి అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శుక్ల బోయిన రాంబాబు డిమాండ్ చేశారు, కన్నాపురం నవోదయ భవన నిర్మాణ కార్మికుల సమావేశం బి. రాఘవులు అధ్యక్షతన జరిగింది, ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాంబాబు హాజరై మాట్లాడారు, 2009లో ఏర్పడిన భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ వెల్ఫేర్ బోర్డు ద్వారా 2019 వరకు కార్మికులకు వివిధ సంక్షేమ పథకాలు అందాయని తెలిపారు. అయితే 2020 నుంచి సంక్షేమ పథకాలు అమలు కాకపోవడంతో భవన నిర్మాణ కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, 2026 మార్చి 1 నుంచి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు పథకాల్లో ప్రమాద బీమా సౌకర్యం లేదని, ప్రమాదంలో గాయపడి వికలాంగులైన కార్మికులకు నష్టపరిహారం అందడం లేదని అన్నారు. ప్రమాదం జరిగినప్పుడు ఆస్పత్రిలో చికిత్స అనంతరం బెడ్‌రెస్ట్‌లో ఉండే కార్మికులకు ఆర్థిక సహాయం కూడా లేదని పేర్కొన్నారు. పాత చట్టంలో ఉన్న అన్ని సంక్షేమ పథకాలను తిరిగి అమలు చేయాలని డిమాండ్ చేశారు, పోలవరం కేంద్రంగా ఉన్న లేబర్ కార్యాలయం భవన నిర్మాణ కార్మికులకు అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాంబాబు తెలిపారు.

కార్మికులకు సౌకర్యంగా ఉండేలా కొయ్యలగూడెం లేదా జంగారెడ్డిగూడెంలో లేబర్ కార్యాలయం ఏర్పాటుచేసి,శాశ్వతఅధికారులను నియమించాలని కోరారు, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అక్టోబర్ 8న ఏలూరు కలెక్టరేట్ వద్ద నిర్వహించనున్న ధర్నాలో భవన నిర్మాణ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు,

ఈ సమావేశంలో వెంప త్రిమూర్తులు, అరిగెల కొండలరావు, వెంప నారాయణ, కొల్లం చిట్టి, జానకిరామ్, వెంప దుర్గాప్రసాద్, సుర వీరభద్రం, షేక్ గాలి తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా లీగల్ అడ్వైజర్ గా గుడిపాటి సుందర్ రాజు నియామకం



గుడిపాటి సుందర రాజు,
అమరావతి పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా లీగల్ అడ్వైజర్.

**జనసముద్రంన్యూస్, అక్టోబర్ 3;**

అమరావతి పార్టీ ఏపీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి గుడిపాటి సుందర్ రాజు ని అమరావతి పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా లీగల్ అడ్వైజర్ గా శనివారం నియమించడం జరిగింది. ఈ సందర్భంగా సుందర రాజు వర్కింగ్ ప్రెసిడెంట్ నవులూరి శివారెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## 11 గ్రామాల్లో ఒకేరోజు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన విప్ బొమ్మిడి నాయకర్







**- గ్రామీణాభివృద్ధిలో సరికొత్త శకం**

**- నరసాపురం మండలంలో రూ. 4.60 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం**

**- నాడు వైకాపా పాలనలో గుంతల మయం**

**- నేడు కూటమి ప్రభుత్వంలో సీసీ రోడ్ల పండుగ!**

**నరసాపురం అక్టోబర్ 03 జనసముద్రం ప్రతినిధి**

గ్రామాల సమగ్రాభివృద్ధే ప్రధాన ధ్యేయంగా అడుగులు వేస్తున్న రాష్ట్ర కూటమి ప్రభుత్వం, పల్లెల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తోంది. ఇందులో భాగంగా శనివారం నరసాపురం మండలంలోని 11 గ్రామ పంచాయతీల పరిధిలో భారీ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్. మండల పరిధిలో మొత్తం లిరూ. 4.10 కోట్ల భారీ (వి బి జి రాంజీ) నిధులతో నూతన సీసీ (సీసీ) రోడ్ల నిర్మాణాలకు, అలాగే పాడి రైతుల సంక్షేమం కోసం రూ. 50 లక్షల నిధులతో మినీ గోకులం (పశువుల) షెడ్ల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ , టీడీపీ ఇంచార్జి పొత్తూరి రామరాజు మాజీ శాసనసభ్యులు బండారు మాధవ నాయుడు, సంయుక్తంగా పాత నవరసపురం, సరిపల్లి, మల్లవరం, రాజుగారి తోట, వై.ఎస్. పాలెం, ఎల్.బి. చెర్ల, వేములదీవి ఈస్ట్, బియ్యపుతిప్ప, దర్భరేవు, సారవ మరియు లక్ష్మణేశ్వరంలో శంకుస్థాపన చేశారు. ఈ శంకుస్థాపన కార్యక్రమాల అనంతరం బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ "గత ఐదేళ్ల వైకాపా పాలనలో పల్లెల్లో ఒక్క గుంత పూడ్చిన పాపాన పోలేదు. కొత్త రోడ్లు వేసే ఆలోచనే ఆ ప్రభుత్వానికి రాలేదు. గ్రామీణ రోడ్లన్నీ గుంతల మయమై, వర్షాకాలం వస్తే ప్రజలు నరకయాతన అనుభవించారు. అభివృద్ధి అనే పదానికి అర్థం తెలియని అంధకార పాలనను గత ఐదేళ్లు చూశాం. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అతి కొద్ది కాలంలోనే పల్లెలకు మళ్లీ ప్రాణం పోస్తున్నాం. నాడు వాళ్లు వేయలేని రోడ్లన్నీ నేడు కూటమి ప్రభుత్వంలో పండుగ వాతావరణంలో వేస్తున్నాం. నిధుల కొరత లేకుండా గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పనకు కట్టుబడి ఉన్నాం" అని ఆయన స్పష్టం చేశారు. ఈ శంకుస్థాపన కార్యక్రమాలలో కూటమి పార్టీల స్థానిక ప్రజాప్రతినిధులు, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మార్కాపురం నూతన డీఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన సిద్ధం సేవ న్యూస్ చైర్మన్



**మార్కాపురం, అక్టోబర్ 3 (జన సముద్రం న్యూస్)**

మార్కాపురం నూతన డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన నిమ్మగడ్డ సత్యనారాయణను శనివారం ఉదయం ఆయన కార్యాలయంలో సిద్ధం సేవ న్యూస్ చైర్మన్ మంచా సాయి మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా నూతన డీఎస్పీ నిమ్మగడ్డ సత్యనారాయణకు పుష్పగుచ్ఛం అందజేసి శు భాకాంక్షలు తెలిపారు.

అనంతరం మార్కాపురం ప్రాంతానికి సంబంధించిన పలు ప్రజా సమస్యలు, శాంతిభద్రతల పరిస్థితి, ప్రజలకుపోలీసు శాఖఅందిస్తున్న సేవలుతదితర అంశాలపైమర్యాదపూర్వకంగా చర్చించారు.

ప్రజలకు పోలీసు శాఖ మరింత చేరువగా ఉంటూ, వారి సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆకాంక్షించారు. మార్కాపురం డివిజన్‌లో శాంతిభద్రతల పరిరక్షణకు నూతన డీఎస్పీ ఆధ్వర్యంలో మరింత సమర్థవంతంగా చర్యలు కొనసాగాలని మంచా సాయి కోరారు.

నూతన డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన నిమ్మగడ్డ సత్యనారాయణకు ఈ సందర్భంగా మంచా సాయి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

## గుంటూరు లో జరిగిన మీటింగ్ లో పాల్గొన్న దేశావత్ శివాజీ







**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం, అక్టోబర్ 3 ;**

ఆంధ్రప్రదేశ్ గుంటూరు జిల్లా కూటమి ప్రభుత్వం టిడిపి, బిజెపి, జనసేన రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు గుంటూరు లోని 16వ వార్డులో మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గుంటూరు జిల్లా బీజేపి ఎస్టీ సెల్ అధ్యక్షులు కుర్రా శ్రీను నాయక్ ని గుంటూరులోని 16వ మండల ఇన్చార్జిగా నియమించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గ వెల్దుర్తి మండల టిడిపి ఎస్టీ సెల్ అధ్యక్షులు దేశావత్ మల్లయ్య నాయక్ కుమారుడు దేశావత్ శివాజీ నాయక్ కూడా పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా 16వ వార్డులోని పత్తి బజార్ లో చెట్లు నాటడం జరిగింది.

## మార్కాపురం జిల్లా ఎస్పీ పంకజ్ కుమార్ మీనాను మర్యాదపూర్వకంగా కలిసిన సిద్ధం సేవ న్యూస్ చైర్మన్ మంచా సాయి



**మార్కాపురం, అక్టోబర్ 3 (జన సముద్రం న్యూస్)**

మార్కాపురం జిల్లా ఎస్పీ పంకజ్ కుమార్ మీనాను సిద్ధం సేవ న్యూస్ చైర్మన్ మంచా సాయి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ పంకజ్ కుమార్ మీనాకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ భేటీలో పలు అంశాలపై ఇరువురూ స్నేహపూర్వకంగా చర్చించుకున్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు పోలీసు శాఖ అందిస్తున్న సేవలు తదితర అంశాలపై సౌహార్దపూర్వకంగా మాట్లాడుకున్నారు.

అనంతరం జిల్లా ఎస్పీ పంకజ్ కుమార్ మీనాకు సిద్ధం సేవ న్యూస్ చైర్మన్ మంచా సాయి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మర్యాదపూర్వక భేటీ స్నేహపూర్వక వాతావరణంలో జరిగినట్లు పేర్కొన్నారు...

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram